


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914


విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 21 • పేజీలు : 8 • సోమవారం 21 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur| Ongole| Nellore Tirupati


## ఈ ప్రమాదం హృదయ విదారకం

- రాజస్థాన్‌లో ఘటనపై మోదీ విచారం



న్యూఢిల్లీ,అక్టోబరు 20 : రాజస్థాన్‌లోని ధోల్ పుర్‌లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. 'ఈ ప్రమాదం హృదయ విదారకం.అమాయక చిన్నారులతో సహా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు నా మిగతా 7లో

## ఆగని బాంబు బెదిరింపులు..



న్యూఢిల్లీ,అక్టోబరు 20 : భారత్‌కు చెందిన విమానాలకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. విమానయాన సంస్థలు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా..బెదిరింపులు ఆగడం లేదు. ఆదివారం కూడా 20కిపైగా ఈ తరహా ఘటనలు నమోదయ్యాయి. ఉదయం నుంచి ఇప్పటివరకు విస్తారా, ఆకాశ ఎయిర్‌తో పాటు అనేక సంస్థల విమానాలకు ఈ తరహా బెదిరింపులు మిగతా 7లో

## డయేరియా మరణాలపై విచారణ..



- గుర్ల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

గుర్ల,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) : విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గుర్లలో అతిసారంతో 8 మంది మృతి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న పరిస్థితిని, బాధితులకు అందుతున్న మిగతా 7లో





## ఎపి ప్రజలకు దీపావళి కానుక..!

- ◆ దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తాం
- ◆ ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- ◆ ఎపి పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) : సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తామని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరుజిల్లా తెనాలి మండలం సంగం జాగర్లమూడిలో మిగతా 7లో

## అభివృద్ధిలో దేశానికే ఆదర్శం కావాలి



- ◆ రాజధాని నిర్మాణానికి తిరిగి శ్రీకారం చుట్టడం సంతోషం
- ◆ అమరావతి పునరుజ్జీవంగా నేను భావిస్తున్నా..
- ◆ అమరావతి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి
- ◆ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

7లో



# ఎపికి మరో తుఫాన్ గండం..!

- రానున్న 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం - మరో రెండు రోజుల్లో వాయుగుండంగా మారే ప్రమాదం - ఈనెల 23 నాటికి తుఫాన్‌గా మారే అవకాశం - ఈనెల 24,25 తేదీల్లో ఉత్తరాంధ్రలో వర్షాలు - పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం - గంటకు 45-65 కి.మీ వేగంతో ఈదురుగాలులు - మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరికలు

అమరావతి,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) : అక్టోబర్ 23న ఒడిశా తీరంలో బంగాళాఖాతంలో తుఫాను ఏర్పడే అవకాశం ఉం దని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆదివారం ఇక్కడ తెలిపింది. అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండి వర్గాలు వెల్లడించాయి.తదుపరి 24 గంటల్లో బంగాళాఖాతం." మధ్య అండమాన్ సముద్రం మీదుగా నిన్న ఎగువ వాయుగుండం ఉత్తర అండమాన్ సముద్రం మీదుగా తెల్లవారుజామున మిగతా 7లో



## ఎలన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ,అక్టోబరు 20 : ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించాలని ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు ఎలన్ మస్క్ సమర్థించారు. అంతేకాదు ఓటింగ్ మెషీన్‌పై కూడా ఆందోళన కరమైన అంశాన్ని పంచుకున్నారు.కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఆరోపించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో మస్క్ తన అభిప్రాయాన్ని మిగతా 7లో






## కృష్ణమ్మ పరవళ్లు

- ◆ ప్రకాశం బ్యారేజీ 70 గేట్లు ఎత్తి నీటి విడుదల
- ◆ శ్రీశైలంలో 6 గేట్ల ద్వారా నీటి విడుదల
- ◆ నదీ పరివాహకప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



విజయవాడ,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) : ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో కృష్ణా నదికి వరద పోటెత్తుతోంది. దీంతో అధికారులు ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.మొత్తం 1.18 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.భారీ మిగతా 7లో



## మహిళలకు రక్షణ ఎక్కడ..?

- ఇదేం రాజ్యం చంద్రబాబూ..
- బద్వేల్ ఘటనపై జగన్ ఆవేదన

అమరావతి,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) : బద్వే ల్‌లో కాలేజీ విద్యార్థినిని హత్యాచారం చేసిన ఘటనపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ మిగతా 7లో






## సాగునీటి పనులకు నిధులు..

- రూ.8.97 కోట్లకు ప్రభుత్వం ఆమోదం
- 2 నెలల్లోగా పనులు పూర్తయ్యేలా చూడాలి
- పనులకు టెండర్లు పిలవాలని ఆదేశాలు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అమరావతి,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) : 2023లో వచ్చిన మిచాంగ్ తుపాను ప్రభావానికి కాకినాడ జిల్లాలో పలు సాగునీటి కాలువలు, కట్టలు, గేట్లు, పూడికతీత వంటి సమస్యలు ఏర్పడ్డాయి. తుపాను తగ్గిన వెంటనే ఈ నష్టానికి సంబంధించి జిల్లా అధికారులు 288 ఇరిగేషన్ పనులు వెంటనే చేయాలని ప్రతిపాదనలు అప్పటి ప్రభుత్వానికి మిగతా 7లో






ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# జీవనజ్యోతి?

జ్ఞాన జ్యోతులు వెలిగించి అజ్ఞానపు చీకట్లను తొలిగించే గురువు మార్గదర్శకుడు. అట్లే,మనిషి జీవితంలో అనేక రూపాల్లో వెలుగును పంచే స్త్రీ 'జీవన జ్యోతి'. తల్లిగా, ఇల్లాలిగా, సోదరిగా, కోడలుగా, కుమార్తెగా ప్రతి పాత్రలోనూ ప్రేమను పంచి, సేవలు అందించి,సలహాలు ఇచ్చి జీవితంలో వెలుగులు పండించే మమతల మాగాణి మహిళ. ప్రపంచంలోని మిగిలిన దేశాల్లో ఎలా ఉన్నా, భారతదేశంలో స్త్రీని శక్తి స్వరూపంగానే భావించి,గౌరవించే సంప్రదాయం తరతరాలుగా ఉంది. స్త్రీకి అన్నింటా సమాన హక్కులు ఉండాలనే పోరాటం ఆధునిక కాలంలోనే మొదలైంది.మన దేశపు గత చరిత్రను గమనిస్తే, స్త్రీకి మహోన్నతమైన స్థానమే ఇచ్చారు.బ్రిటిషర్స్ మొదలు ఎందరెందరో విదేశీయులు మన దేశాన్ని దురాక్రమించి,పాలించిన సందర్భంలోనే ఈ అసమానతలు, అణచివేతలు వచ్చాయి.ఆ దుష్ప్రభావాలతో సమాజంలో ధోరణులు మారాయి.వాటి దుష్ఫలితమే నేటి దుస్థితి.ప్రాచీన కాలంలో పురుషులతో సమానమైన హోదా, స్థాయి కలిగిన మహిళల స్థానం మధ్య యుగం నుంచే సన్నగిల్లడం ప్రారంభమైంది. ప్రతి దశలోనూ ఎందరో సంస్కర్తలు మహిళల వైపు నిల్చొని, పోరాడి, హక్కులను కాపాడే ప్రయత్నం చేశారు.అది నిరంతర స్రవంతిగా సాగుతూనే ఉంది.మన దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి,లోక్ సభ స్పీకర్,ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నతమైన పదవులనూ మహిళలు అధిరోహించారు.నేడు న్యాయమూర్తులు,పోలీస్ అధికారులు,పైలెట్ లుగానూ రాణిస్తున్నారు. అధికారంలో స్త్రీలు ఉండడం మనకు కొత్త విషయం కానే కాదు. ప్రాచీన కాలంలో మహిళలు అక్షరాధికులు కూడా.భర్తను ఎన్నుకునే హక్కు వారికే ఉండేది.బాల్య వివాహ సంప్రదాయం 6వ శతాబ్దంలో ప్రారంభమైంది. అటువంటి విధానం గతంలో లేదు.సతీ సహగమనం వంటివి కూడా ఇంచుమించుగా అప్పుడు వచ్చినవే.భర్త మరణిస్తే, తిరిగి పెళ్లి చేసుకోడాన్ని నిషేధించే విధానాలు కూడా మధ్యకాలంలో పరిణమించినవే.అనేక ఆంక్షలు మొదలైన కాలంలోనూ స్త్రీలు రాణించారు.ఢిల్లీని పరిపాలించిన రజియా సుల్తాన్ చక్రవర్తిగా ఖ్యాతిని గడించారు.గోండు రాణి దుర్గావతి పదిహేనళ్ళకు పైగా పాలించినట్లు చరిత్ర చెబుతోంది.జహంగీర్ భార్య నూర్జహాన్ మొఘల్ శక్తిగా కీర్తికెక్కింది.శివాజీ తల్లి జిజియాబాయి గొప్ప యోధురాలుగా,పాలకురాలుగా రాణకెక్కింది.దక్షిణాదిలో సైతం ఎంతోమంది మహిళలు గ్రామాలను, మండలాలను,పట్టణాలను పరిపాలించారు.మీరాబాయి భక్తి ఉద్యమానికి ప్రతీకగా నిలిచింది. అక్కమహాదేవి సాధువుగా, కవయిత్రిగా గణనకెక్కింది.మహిళల హక్కుల సాధన గురించి,మూఢ ఆచారాలకు వ్యతిరేకంగానూ ,మహిళల అభ్యున్నతి కోసంరామ్ మోహన్ రాయ్,ఈశ్వర్ చంద్ర విద్యా సాగర్, జ్యోతిరావు పూలే వంటివారు పోరాడి,మహిళా ప్రగతికి పాటుపడ్డారు.వీరంతా పురుషులే. పురుషులందరూ స్త్రీ వ్యతిరేకులు కారని చెప్పడానికి ఇటువంటివారిని ఎందరినో ఉదాహరణగా చెప్పవచ్చు. "స్త్రీలకు స్త్రీలే శత్రువులు " అన్నదాన్ని కూడా కాదనలేం,అని మహిళామణులే చెబుతున్నారు.వరకట్నపు వేధింపులు,ఇంట్లో ఆధిపత్యం కోసం ఆరాటం మొదలైన అంశాల్లో ఈ మాటలు రుజువవుతు న్నాయి. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఝాన్సీరాణీని వీరనారిగా మనం పూజిసున్నాం.కాదంబినీ గంగూలి, ఆనంది గోపాల్ వంటి వారు డిగ్రీలు పొందిన తొలితరం భారతీయ మహిళామణులుగా చరిత్రకెక్కారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని అక్షరాస్యత వైపు మహిళలతో పాటు, పురుషులు కూడా అడుగులు వేశారు. అనిబిసెంట్, ప్రీతిలత వడ్డేదార్,విజయలక్ష్మి పండిట్,సుచేత కృపలానీ,అరుణ అసఫ్ ఆలీ,రాజకుమారి అమృత కౌర్ వంటి వారు స్వాతంత్ర్య సమర యోధులుగాభారతదేశపు భాగ్య విధాతలుగా గౌరవపురస్కారాలు అందుకున్నారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మహిళల అక్షరాస్యత కూడా మరింతగా పెరిగింది. సమాన హక్కులు కల్పించడానికి రాజ్యాంగంలో కూడా నిర్మాణం చేసుకున్నాం.అవకాశంలో సమానత్వం,సమానమైన పనికి సమాన జీతం,మహిళల గౌరవానికి భంగం కలిగించకుండా చూసే చర్యలకు సంబంధించిన హక్కులను రాజ్యాంగంలో పొందుపరుచుకున్నాం.క్రిమినల్ ప్రొసీజర్ కోడ్,పీనల్ కోడ్ లోనూ అనేక మార్పులు చేసుకున్నాం.మహిళా కమిషన్ లు నిర్మించుకున్నాం. మహిళా రిజర్వేషన్ బిల్లును రూపొందించుకున్నాం.ఇట్లా మన దేశంలో స్త్రీకి ప్రతి చోటా హక్కు,స్వేచ్ఛ ఉండే విధంగా చూసుకున్నాం.నేడు మహిళల స్థానం సమున్నతంగా ఉంది.ఇంకా అనేక చోట్ల పెరగాల్సిన అవసరమూ ఉంది.ఇంతటి ఘన చరిత్ర,ప్రగతి ఉన్న స్థానంలోనే, కొన్ని చీకటి కోణాలు కూడా ఉన్నాయి.ఎన్ని కఠినమైన చట్టాలు వచ్చినా, ఎంతటి సాంకేతిక అభివృద్ధిని సాధించుకున్నా,ఎంత అక్షరాస్యత పెరిగినా స్త్రీలపై వేధింపులు ఆగడం లేదు.హత్యలు తగ్గడం లేదు. వివక్షకు చరమగీతం వినిపించడం లేదు.వీటి నుంచి బయటపడిన నాడే మన నాగరికత పెరిగినట్లుగా భావించాలి. ఆర్థిక స్వావలంబను కూడా ఇంకా పెరగాల్సి వుంది.స్త్రీ అంటే ప్రేమమూర్తి, త్యాగమూర్తి, సేవాపరాయణి."క్షమయా ధరిత్రి" అని కూడా అన్నారు.భూమికి ఎంత సహనం ఉంటుందో స్త్రీకి కూడా అంతే సహనం ఉంటుందని దాని సారాంశం. కష్టాలు,అవమానాలు పడుతున్నా సహనంగా ఉంటోందని స్త్రీని చిన్నచూపు చూడరాదు. మనల్ని కనిపెంచింది తల్లి.మనల్ని కనిపెట్టుకొని ఉండేది ఇల్లాలు.మన కళ్ళల్లో నీళ్ళు రాకుండా చూసుకునే వ్యక్తి సోదరి. మన శ్రేయోభిలాషిమన స్నేహితురాలు.ఇంతటి మహిళలకు ప్రగతి, స్వేచ్ఛ, అధికారం,గౌరవం ఇంకా పెరగాలి.మహిళామణులకు కృతజ్ఞతలు చెప్పుకుందాం.

# విధి నిర్వహణ సరేసరి..హక్కుల మాటేమిటి మరి



శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం..అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై దెబ్బది అయిదు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో , కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలి కొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలోమార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణంప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలోమమేకమవుతున్నారు. "పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కృషి"...... గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసింది. గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలు తో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హోంగార్డు'లకు జీత భత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం"అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**రామ కిష్టయ్య సంగనభట్ల**

# ఆర్థిక ప్రగతికి పొదుపు పునాది



(ఒక్కొక్క బిందువు కలిస్తేనే పెద్ద మహా సముద్రం) ఒక్కొక్క బిందువు కలిస్తేనే పెద్ద మహా సముద్రం తయారవుతుంది అని.ఒక్క రూపాయి అంటుంది నన్ను వందకు పెంచు తరువాతనిన్ను నేను పెంచుతాను అని ఈ సామెతలు అన్ని పొదుపు గురించి చెప్పినవే. కాలు వంకర పోకుండానే కంటి చూపు తగ్గిపోక ముందే వయస్సు ఉడుగక ముందే వీలైనంత కూడబెట్టు అనేది మనకు పెద్దలు ఉగ్గుపాలతో నేర్పే మొదటి ఆర్థిక సూత్రం. సాధారణంగా వాడుక భాషలో పొదుపు అంటే తమ ఆదాయంలో. డబ్బును ఖర్చు పెట్టకుండా అట్టేపెట్టుకోవడం ఉదహారణకు బ్యాంకులో ఖాతాలో వేసుకోవడం .ఆర్థిక పరిభాషలో పొదుపు ఆర్థిక శాస్త్ర పరిభాషలో ఆదాయంలో వినియోగం చేయగా మిగిలిందే పొదుపు. మరింత విస్తృత అర్థములో పొదుపు అంటే ఖర్చును తగ్గించుకోవడం. పెట్టుబడుల్లో నష్ఠభయం (రిస్క్) వుంటుంది కనుక ధనాన్ని ఖర్చు పెట్టకుండా ఉంచుకోవడమే పొదుపుకు సరైన అర్థం . వ్యవహారికంగ పొదుపు ఒకవిధమైన ఆలోచనా విధానం జీవన విధానం.ప్రజలలో పొదుపు ప్రవృత్తిని పెంచడం.పొదుపు పట్ల ప్రజల ప్రవర్తన సమీకరించడం సంపద ప్రాముఖ్యతను నిరంతరంగుర్తు చేస్తూ దేశములో పొదుపు పెంచే వాతావరణాన్ని సృష్టించడానికి అనువైన పరిస్థితులు కల్పించడం .దేశ ఆర్థిక పురోభివృద్ధికి కావలసిన పెట్టుబడి పొదుపు ద్వారానే సాధ్యమౌతుంది అని ప్రజలకు తెలియచేయడం .ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పొదుపు పెట్టుబడి ప్రధాన పాత్ర పోషిస్థాయి.ఆర్థిక వ్యవస్థ లో మూలధనం పెరుగుదల పొదుపు రేటు మీద ఆధారపడి వుంటుంది. ప్రపంచ పొదుపు దినోత్సవం బి చరిత్ర ప్రపంచ పొదుపు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 30న నిర్వహిస్తారు .సామాన్య పౌరులకు పొదుపు ప్రాముఖ్యత పొదుపు పదతుల పట్ల అవగాహన కల్పించడం కోసం జరుపుతారు. స్పెయిన్ లో 1921 లోమొదటి జాతీయ దినోత్సవం జరిగింది. 1924 లో ఇటలీలోని "మిలాన్" నగరంలో జరిగిన మొదటి అంతర్జాతీయ పొదుపు సమావేశంలో అక్టోబర్ 30ని ప్రపంచ పొదుపు దినోత్సవం గా ప్రకటించింది . ఇటాలియన్ ప్రొఫెసర్ "ఫిల్లోపో రవిజ్జా" ఈ రోజును అంతర్జాతీయ పొదుపు దినంగా ప్రకటించారు.దీనినే ప్రపంచ పొదుపు దినంగా కూడా పిలుస్తారు .పొదుపు కాంగ్రెస్ తీర్మానంలోప్రపంచ పొదుపు దినంగా పాటిస్తున్నారు. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా వున్న ద్రవ్య సంస్థలు' ఆర్థిక సంస్థలు బ్యాంకులు 'పొదుపు దినాన్ని నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులన్ని ప్రపంచ పొదుపు దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రపంచంలో "ఇంటర్నేషనల్ సేవింగ్స్ బ్యాంక్ ఇన్స్టిట్యూట్ కి" చెందిన 940 బ్యాంక్స్ క్రియాశీలకంగా 'నిర్మాణాత్మకంగా పనిచేస్తున్నాయి.భారతదేశంలో అక్టోబర్ 30 న పొదుపు దినోత్సవం జరుపుకుంటారు. పొదుపు విషయములో స్త్రీ 'పురుషులు పెద్దలు 'పిల్లలు అన్న బేధం లేకుండా అందరూ పొదుపు చేయడానికి అర్హులే. పొదుపు అనేది అన్ని విషయాలకు వర్తిస్తుంది. విద్యుత్ ' నీటిని ఆహారాన్ని అనవసరంగా వృధా చేయకుండా పొదుపు చేసే . ఉద్దేశ్యముతో పొదుపు దినోత్సవాన్ని నిర్వహిస్తారు.ఇంతకు ముందు తరాల వారితో పోలిస్తే ప్రస్తుతం పొదుపుపై ప్రజల్లో అవగాహన చైతన్యం పెరిగింది. ఉన్న వనరులను ఒక్క సారిగా పూర్తిగా వాడకుండా తెలివిగా జాగ్రత్తగా భవిష్యత్తు అవసరాల కోసం ఒక క్రమపద్ధతిలో ఉపయోగించడాన్ని పొదుపు అంటారు. మారుతున్న పరిణామాలను గుర్తిస్తూ అందుబాటులో వున్న వనరులను క్రమపద్ధతిలో అభిలషణీయం వాడుకోవాలన్న ఉద్దేశ్యముతో నిర్వహిస్తున్న ఈ దినానికి అభివృధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మంచి స్పందన వచ్చింది.1921 లో స్పెయిన్' అమెరికా వంటి దేశాల్లో జాతీయ స్థాయిలో సేవింగ్స్ డే జరుపుకోవడం ఒక ముఖ్యమైన సాంప్రదాయమైంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ పొదుపు దినం1955 మరియు 1970 మధ్య సంవత్సరాలలో పొదుపు ప్రజాదరణ పొందింది . ప్రపంచ దేశాల జిడిపి లో పొదుపు రేటు ప్రపంచలోనే స్థూల జాతీయ ఉత్పత్తి లో (జిడిపి)65.9 శాతం పొధుపుతో "ఐర్లాండ్" ప్రథమ స్థానం ' 56.3 శాతం పొదుపు తో"సింగపూర్ "రెండో స్థానం ఆక్రమించింది."ప్రపంచ బ్యాంక్ అభివృద్ధి నివేదిక" ప్రకారం ఇండియా స్థూల జాతీయ ఉత్పత్తి లో(జిడిపి) 2019 లో పొదుపు 27.99 శాతం నమోదు అయింది.మార్చి 2019 లో బ్యాంక్ డిపాజిట్ లలో గృహరంగ పొదుపు3.8 శాతం ఉండగా 2018 లో పొదుపు 32.4 శాతం నమోదు కావటం గమనార్హం. ప్రజలు రియల్ ఎస్టేట్ రంగములో పెట్టుబడులు పెట్టే దోరిణి పెరిగింది.దాని వల్ల ఆర్థిక వ్యవస్థలో ని పొదుపు రేటు లోతగ్గుదల చోటుచేసుకుంది. ప్రజలుతమ భవిష్యత్తు అవసరాలకోసం చిన్న 'పెద్ద మొత్తాలలో పొదుపు చేయడం అలవాటు చేసుకున్నారు. పొదుపు చేయడం ఆచరణాత్మకంగా కొన్ని దేశాల్లో సంప్రదాయంగా మారింది. "మన పెద్దలు నిరంతరం మనం సంపాదించే దానికంటే తక్కువ ఖర్చు చేసి భవిష్యత్తులో ఉపయోగ కోసం కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చెబుతారు.మన ఆదాయానికి అనుగుణంగా డబ్బు ఖర్చు .చేయమని భోదిస్తారు. మరియు ఖర్చులు మన ఆదాయానకి మించ కూడదు "పిండికొద్ది.రొట్టె"అన్న సామెత మన జీవన విధానం కావాలి".పొదుపు విజయానికి మార్గం.ఆదాయం అదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయంలో ఉపయోగపడుతుంది . పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బులు సృష్టించడానికి ఉపయోగపడుతుంది.అభివృధి లో బి పోటీ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధిలో పోటీ నెలకొంది. దేశాల ఆర్థిక.పారిశ్రామిక. వాణిజ్యాభివృధికి కావలసిన పెట్టుబడులను మూలధన వనరులను 'పొదుపు సమకూరుస్తుంది.అయా దేశాల జీఎన్ పి లో ఉపాంత ఉత్పాదక మూలధన నిష్పత్తి దేశములో ప్రజలు చేసే పొదుపు ప్రవృత్తి మీద ఆధారపడి వుంటుంది. కాబట్టి" "నేటి పొధుపే భవిష్యత్తు అభివృద్ధికి మదుపు "అనేది నినాదం కాకుండా ఒక విధంగా ప్రభుత్వాలు ఆర్థిక సంస్థలు" "ప్రపంచ పొ దుపు దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించాలి. గృహాలకు మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు పొదుపు యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించాలి. .వారు చేసే పొదుపులో తమ భద్రత దేశబద్రత ఇమిడి వుందన్న వాస్తవాన్ని ప్రచారం చెయ్యాలి. మరియు ప్రతి డిపాజిటర్ తమ పొదుపు జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఎలా తోడుపడుతుంది అనే అంశాల పై సదస్సులను చర్చలను'గోస్టులను ఉపన్యాసాలను నిర్వహించి ప్రజలలో పొదుపు ప్రవృత్తిని పెంపొందించాలి. కుటుంబాలను 'పిల్లలు 'సమాజాన్ని ఇందులో భాగస్వాములు చెయ్యాలి.. సమాజములో పొదుపు ప్రాముఖ్యత పట్ల అవగాహన కలిగిస్తారు. పొదుపును అనేక రూపాల్లో చేయవచ్చు. విద్యుత్తు ఆదా టెలిఫోన్ ఖర్చులనుతగ్గించడం .విద్యుత్తు వృధా చేయడం లైట్లను ఫ్యాన్లను మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అవసరం లేనప్పుడు ఉపయోగించడం. అదేవిధంగా టెలిఫోన్ విషయంలో సరైన మోడల్ కొనుగోలు చేయడం. కారు ఉపయోగం పై నియంత్రణ మొదలగు వాటి ద్వారా డబ్బులను ఆదా చేయవచ్చు పొదుపు అనేక ప్రయోజనాలుచేకూరుతాయి. ఆహార వ్యర్థాలను నివారించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సహజవనరుల సంరక్షణకు దోహధపడుతుంది. పొదుపు ప్రాముఖ్యతను గుర్తించాలి మారుతున్న సమకాలీన సమాజిక ఆర్థిక' రాజకీయ' సాంకేతిక సాంస్కృతిక' పరిస్థితులు. గ్లోబలైజేషన్' విజృంభిస్తున్న కరోనా మహమ్మారి నేపథ్యంలో ఆర్థిక భద్రత ఆరోగ్యం సంరక్షణ కోసం భవిష్యత్తు అవసరాల కోసం ముందు జాగ్రత్తల కోసం ఆర్థిక వనరులు ఎల్లప్పుడు సమృద్ధిగా వుండవు .దీన్ని దృష్టిలో పెట్టుకొని డబ్బును ఆదా చేయడంతో పాటు పొదుపుపై పూర్తి అవగాహన చైతన్య ము పెంచుకోవాలి .ఆర్థిక అక్షరాస్యత పరివ్యాప్తి ద్వారా ప్రభుత్వం పౌరసమాజం పొదుపు ప్రాముఖ్యత మీద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. పొదుపు విలువ తెలియపరచడానికి 'మీడియా ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించుకోవాలి . లినేటి పొదుపు భవిశ్యతు దేశాభివృద్ధికి గొప్ప మదుపు లిఅన్న విషయాన్ని చాటి చెప్పాలి. పొదుపు అన్ని విషయాలకు వర్తిస్తుంది. సహజవనరుల ,,'జలవనరుల వినియోగం 'విద్యుత్తు ను పొదుపు చేయడం నీటిని 'ఆహారాన్ని అనవసర వృదాను 'అరికట్టడం పొదుపుగా వాడుకోవాలి. పాఠశాలలో కళాశాల స్థాయిలో పొదుపు ప్రాముఖ్యత పద్ధతుల పట్ల పాఠ్యాంశాన్ని ప్రవేశ పెట్టి బాల్యదశలో విద్యార్థులకు పొదుపు చెయ్యడం అలవాటు చెయ్యాలి.డబ్బు ఆదా చేయడం నేర్పితే పెద్దయ్యాక వారికి ఉపయోగడ పడుతుంది.,ఆర్థిక భద్రతకు భరోసా ప్రపంచ పొదుపు దినోత్సవం కేవలం డబ్బులు ఆదా చెయ్యడానికి మాత్రమే పరిమితం కాలేదు. దేశ పారిశ్రామిక వ్యవసాయ' సేవా రంగాల అభివృద్ధికి దేశ ఆర్థిక భద్రతను బలోపేతం చేయడానికి దోహద పడుతుంది.డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విస్తరించాలిఅభివృధి చెందుతున్న దేశాల్లో ప్రజలు బ్యాంకులు అందించే సేవలకు దూరంగా ఉన్నారు. పేద వర్గాలు మహిళలు 'యువత బ్యాంకింగ్ కార్యకలాపాలలో భాగ స్వామ్యములయ్యేట్లు "డిజిటల్ బ్యాంకింగ్ సేవలను" విస్తరించాలి. ఆన్లైన్ ఆర్థిక లావాదేవీల్లో జరుగుతున్న అక్రమాలను మోసాలను అరికట్టాలి. .ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు' స్వశక్తి 'డ్వాక్రా పొదుపు సంఘాలు ఈ దిశగా ,,"ఆర్థిక అక్షరాస్యతా "వ్యాప్తి తో పొదుపును ఉద్యమంగా కొనసాగించాలి. ప్రతి మనిషి తమ సంపాధనలో 20 శాతం పొదుపు చెయ్యాలి. నెలవారీ పొదుపు అలవాటు చేసుకోవాలి.బడ్జెట్లో పొదుపుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆన్లైన్ బ్యాంకింగ్ వనరులను ఉపయోగించాలి. పోస్టాఫీసు లో వున్న వివిధ పొదుపు పథకాల మీద భీమా సౌకర్యాల మీద ప్రజలకు అవగాహన కలిగించాలి. ప్రభుత్వాలు అనుత్పాధక ప్రాజెక్టను సకాలములో (పరిమిత కాలములో) పూర్తి చెయ్యాలి. ప్రాజెక్టుల ను పూర్తి చేయడములో జరుగుతున్న అనవసర జాప్యాన్ని "అవినీతిని" అరికట్టాలి. దేశములో ఆర్థికాభివృద్ధికి' అభివృధికి సహాయ పడటానికి ప్రభుత్వాలు అనవసర వ్యయాన్ని తగ్గించాలి. హేతుబద్దమైన ' ద్రవ్య 'కోశ విధానాల ద్వారా ఉపాధి ఉత్పాదకతను గణనీయంగా పెంచే ఆర్థిక సంస్కరణల అమలుతో ఆర్థిక వ్యవస్థలో పొదుపు రేటు పెరుగుటానికి చర్యలు తీసుకోవాలి. కేంద్ర బ్యాంక్ వడ్డీ రేట్లు రేపో రివర్స్ రెపో రేట్ సరళీకరణ తో సమగ్రమైన ద్రవ్యవిధానాన్ని అమలుచెయ్యాలి. ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించి ఆర్థిక వ్యవస్థలో పొదుపు రేటు ద్విగుణీకృతమయ్యే చర్యలతో కూడిన కార్యాచరణకు పూనుకోవాలి.

**నేదునూరి కనకయ్య**

# దేవుడంటే ఏంటి?పూజ చేయకపోతే ఏమవుతుంది?

పూజ అనేది కూడా ఒక యోగ పక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే పక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ పక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలొ మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాద్యత కూడా పెద్దవారిపై ఉంది.....దేవుడంటే ఏంటి? పూజ చేయకపోతే ఏమవుతుంది? అని...చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది. మనవాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. ' అలా మాట్లాడితే కళ్లుపోతాయి' అని .మనకు భవవంతుని గురించి అవగాహన లేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు ... మనం వాడే మాట అదే!. కళ్లు పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !. మనం చెప్పాల్సిన సమాధానం అది కాదు. తెలియని వారికి అలా చెప్ప డం వల్ల ...వారికి దేవునిపై మనసు విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.

# అస్సాగో ఇథనాల్ కంపెనీ బాధితులకు అండ

## సామూహిక పోరాటానికి నేను సిద్ధం

## సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్యచంద్ర



**గోకవరం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో అస్సాగో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు వల్ల పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఈనాలుగు గ్రామాల బాధితులకు అండగా నిలవడమే కాకుండా, ఈసమస్యను పరిష్కారం కోసం చేపట్టే సామూహిక పోరాటానికి సంఘీభావంగా ఉంటూ, తాను పాల్గొంటానని సామాజిక ఉద్యమనేత పాటంశెట్టి సూర్యచంద్ర వెల్లడించారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాలుష్యం, పొగ, బూడిద, శబ్దాలు వెదజల్లుతూ, ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న అస్సాగో ఇథనాల్ కంపెనీ బాధితులకు అండగా ఉంటామని తెలియజేశారు. కంపెనీవారు స్థానిక శాసనసభ్యునికి ఇచ్చిన గడువు ముగిసిందని అయినప్పటికీ దుర్వాసన రెట్టింపు అయిందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని గడువులోగా సమస్య పరిష్కరిస్తే ప్రజలు రుణపడి ఉంటారని, సమస్య పరిష్కారంకాని పక్షంలో ఈసమస్య పరిష్కారానికి మొట్టమొదటగా శ్రీకారం చుట్టిన మరోతి శివగణేష్ మంగళవారం, 22 వ తేదీ ఉదయం 5 గంటల నుండి సామూహిక ఆమరణ నిరాహార దీక్ష అందరం కలిసి చేద్దాం అందరూ కలిసిరండి అని పిలుపునిచ్చారు. సమస్య పరిష్కారం కాని పక్షంలో మంగళవారం ఉదయం నుండి అందరం సామూహిక నిరాహారదీక్షలు చేయడంతో పాటు మిగిలిన వారు సామూహిక నిరాహారదీక్షలో ఉన్నవారికి అండగా ఉండవలసిన అవసరం బాధ్యత ప్రతి ఒక్కరిదని, ఇది మనందరి సమస్య అన్నారు. బాధితులతో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు అందరూ ఈఉద్యమంలో పాల్గొనాలని, అప్పుడే సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

ఈసమస్య మరోతి శివగనేష్ దో, పాటంశెట్టి సూర్యచంద్ర దో కాదని, వేలాదిమంది ఊపిరి సమస్య అని, అందరూ ఏకం కావాలని, నాలుగు గ్రామాల యువకులు, పెద్దలు ఉద్యమానికి కార్యాచరణ తయారు చేయండని సూచించారు. ఈ ఉద్యమానికి,పోరాటానికి నేను సిద్ధం అని పాటంశెట్టి సూర్యచంద్ర, తెలియజేస్తూ, బూరుగుపూడి నా ఫోన్ నెంబర్ 9959978899, ఈరకంగా ఉద్యమంలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఉద్యమానికి నేను సిద్ధం అని మీ పేరు, గ్రామం, ఫోన్ నెంబర్ పెట్టాలని కోరారు. అంతేకానీ ఇటువంటివి వద్దని, యుద్ధానికి సిద్ధం అనే వారి వివరాలు తెలియజేయండని చేశారు. భగవంతుని దయవల్ల మన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సమస్య పరిష్కారం చేస్తారని ఆశిద్దాం, లేనిపక్షంలో సమస్య పరిష్కారానికి అస్సాగో ఇథనాల్ కంపెనీ బాధితుల పోరాట కమిటీ ఏర్పాటు చేసుకుని పోరాటం ఉధృతం చేద్దాం అని వెల్లడించారు.

### ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్టు పూర్తి చేసి

## రైతుల జీవితాలలో వెలుగులు నింపుతాం

### వైకాపా నాయకులు రీ సర్వే పేరుతో పేదల భూములను కాజేశారు



**అనకాపల్లి అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** కశింకోట మండలంలోని సుందరయ్య పేట, తీడ, చెరకాం, కన్నూరుపాలెం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు. ఆదివారము శంకుస్థాపన శాసనసభ్యులు రామకృష్ణ చేశారు గ్రామాలలో 4500కో ట్లతో 30వేలకు పనులు ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వందే 1కోటి 7లక్షలతో తీడ నుండి తోటకూరపాలెం రోడ్డుకు శంకుస్థాపన జల జీవన్ మిషన్ పథకం ద్వారా అనకాపల్లి నియోజకవ ర్గంలో ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తాం మనీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ,చోడవరం శాసనసభ్యులు రాజు పాల్గొని మాట్లాడారు పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కశింకోట మండలంలోని, సుందరయ్యపేట, తీడ, చెరకాం, కన్నూరుపాలెం గ్రామాలలో మంజూరు చేసిన రోడ్లు, కాలువల నిర్మాణం కోసం వారు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల కోట్లతో 30వేలకు పైగా అభివృద్ధి పనులను మంజూరు చేసిన ఘనత ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్.. కళ్యాణి దే అనీ అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాదిలోపే నియోజకవర్గంలో ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో పలు గ్రామాల్లో పల్లె పండుగ



**అచ్యుతాపురం, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** మండలంలోని రామన్న పాలెం, రాజాం, దోసూరు, రాజన్నపాలెం తదితర గ్రామాలలో ఆదివారం పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీ సీఎం.రమేష్, ఎమ్మెల్యే సుంధరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం.రమేష్ మాట్లాడుతూ పల్లెలు ప్రగతి పథంలో నడిపించేందుకై కూటమి ప్రభుత్వం పల్లె పండుగ నిర్వహిస్తుంది అన్నారు. ఆయా గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంతర్జాతీయ పరిశ్రమల కేంద్రంగా పేరు పొందిన అచ్యుతాపురంను అభివృద్ధిలోనూ, ఉద్యోగాల కల్పనలోనూ ప్రథమ స్థానంలో నిలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు మాధవ్, పప్పల చలపతి రావు, బీజేపి ఎలమంచిలి నియోజక వర్గ కన్వీనర్ సన్యాసి నాయుడు, టీడీపీ నాయకులు రాజన రమేష్ కుమార్, డ్రీమ్స్ నాయుడు, జనపరెడ్డి నర్సింగరావు, జనసేనా నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలాపూడి రామదాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ దృష్టికి వార్డులసెక్రటరీల సమస్యలు



**కె.కోటపాడు,అక్టోబర్20(ఆంధ్రపత్రిక):** వార్డుల శానిటేషన్, ఎన్విరాన్మెంటల్ సెక్రటరీల సమస్యలపై మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందచేశామని, శానిటేషన్ సెక్రటరీల సమస్యలపై ఒక కమిటీని వేసి పరిష్కరించాలని కోరామని గ్రామ,వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు శ్రీనివాస్, విశాఖపట్నం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు వెంకన్నపాత్రుడు చెప్పారు. ముఖ్యంగా శానిటేషన్ సెక్రటరీల టైమింగ్స్, శానిటేషన్ సెక్రటరీల పబ్లిక్ హాలిడేస్, శానిటేషన్ సెక్రటరీలు నిర్వహించాల్సిన విధులు, సచివాలయ పరిధిలో చేయాల్సిన సర్వీసుల గురించి వివరించామని తెలిపారు. శానిటేషన్ సెక్రెటరీ ప్రమోషన్ ఛానల్ కోసం కోరామని తెలిపారు. దీనిపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారని శ్రీనివాస్, వెంకన్నపాత్రుడు చెప్పారు.

### శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

## జోన్3 ఎలక్ట్రికల్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు దంపతులు



**మధురవాడ, అక్టోబర్20(ఆంధ్రపత్రిక):** జీవిఎంసీ 6వార్డు చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో జోన్ 3 ఎలక్ట్రికల్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వాదం చేసారు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు దంపతులకు దుశ్శాలువతో సత్కరించి అమ్మవారి చిత్ర పటాన్ని అమ్మవారి ప్రసాదాన్ని అందజేసారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పిళ్లా రాము, పిళ్లా అప్పన్న, నాగోతి అప్పారావు, డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయిబాబా అవతార ప్రకటన దినోత్సవం



**కె.కోటపాడు, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీ రామ కోవెల వద్ద తండులార్చన సాయి గాయత్రి 108 పర్యాయాలు పఠించారు. సాయి నామ సంకీర్తనలు చేశారు. శ్రీ సత్య సాయి భజన మండళ్ల కె.కోటపాడు సమితి కన్వీనరు బండారు నారాయణ పాత్రుడు ఆధ్వర్యంలో సుమారు 49 మంది బాల వికాస్ విద్యార్థులు అర్చన, సంకీర్తనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయుడు మండల మురళీ కృష్ణ, బాల వికాస్ గురువులు బండారు రామలక్ష్మి, జేగురుపాటి జ్యోస్న, పైల ధరణి తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవముగా స్వామి వారి

# నిత్య కల్యాణం



**విశాఖపట్నం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరము స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

### గైస్ కశాలలో నూతన కోర్సు కోసం

# దరఖాస్తులు ఆహ్వానం

### వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం

### సాయంత్రం 6 నుంచి 9 వరకు తరగతులు




**విశాఖపట్నం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** స్థానిక కెమికల్ ఇంజనీరింగ్ కళా శాలలో సాయంత్రం వేళ ల్లో, పెట్రో కెమికల్స్, ప్లాస్టి క్స్ అండ్ పాలిమర్స్ విభా గంలో వర్కింగ్ ప్రొఫెషనల్స్ గా డిప్లమో కోర్సెస్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను నవంబర్ 1 నుంచి ప్రారంభం అవుతున్నాయని, ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి రమణ తెలిపారు. ఈ కోర్సెస్ లో జాయిన్ అవ్వాలి అంటే గుర్తింపు పొందిన పరిశ్రమలలో, కేంద్ర లేదా రాష్ట్ర సంస్థలలో, ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలలో ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ, బై.పి.సి, ఐ.వి.సి, .లేదా ఐటిఐ సర్టిఫికెట్ తో కెమికల్ ప్లాంట్లో మెయింటెనెన్స్ మెకానిక్/అటెండెంట్ ఆపరేటర్) లేబరేటరీ అసిస్టెంట్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్ తదితర విభాగాలలో మినిమం ఒక సంవత్సరం పాటు రెగ్యులర్గా పనిచేస్తూ, కళాశాలకు 50 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు పదోన్నతి కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26 సాయంత్రం 5: గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలనీ, 28 న ఉదయం 10 గంటలకు కౌన్సిలింగ్ కు అటెండ్ అవ్వాలని,30న ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలుసు కోగలరని, సెమిస్టర్ కు రూ 18 వేలు ప్రభుత్వం నిర్ధారించిన ఫీజు అని తెలిపారు. ఈ సదావకాశన్ని అర్హులైన వారు ఉపయోగించుకోగలరని ప్రిన్సిపాల్ కె.వి.రమణ తెలియచేసారు

### తారా స్థాయికి చేరిన కూటమిలోని విభేదాలు, అచ్యుతాపురం మండలంలో

# శంకుస్థాపన

### చేయకుండానే వెను తిరిగిన ఎంపీ సీ.ఎం.రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**అచ్యుతాపురం, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి, టీడీపీ, జనసేనా కూటమిలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఆదివారం అచ్యుతాపురం మండలం నునపర్తి పంచాయతీలో ఐతి వానిపాలెంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ ఆదివారం శంకుస్థాపన చేయాల్సి ఉంది. గ్రామంలోకి వచ్చే నాయకులను ఆహ్వాణించటానికి జనసేన, టీడీపీ వేరు వేరుగా శిబిరాలు ఏర్పాటు చేసుకొని టెంట్లు ఏర్పాటు చేయటంతో నాయకులకు ఎక్కడకి వెళ్ళాలో తెలియక ఈ గ్రామం రాకుండానే వెను తిరిగి వెళ్ళిపోయారు. దోసురు శివారు నెట్టివానిపాలెంలో 20లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ కం డ్రైనేజీ రోడ్డుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ శంకుస్థాపన చేసి వెనుదిరిగారు. ఐతే నునపర్తి రావాలని ఆ గ్రామస్తులు కోరినప్పటికీ గ్రామంలో విబేధాలు లేకుండా అంతా ఐక్యంగా ఉన్నపుడే వాస్తామని అంత వరకు రామని వెను తిరిగి వెళ్ళిపోయారు. రాజన్న పాలెం పంచాయతీలో కూడా శంకుస్థాపన చేయాల్సి ఉండగా ఆ గ్రామం కూడా వెళ్ళలేదు. దీనితో దోసూరు ఎంపీటీసీ రాజాన పద్మజా అప్పారావు మాష్టారు తదితర టీడీపీ నాయకులతో మాట్లాడి నునపర్తి గ్రామంలో వివాదాలు లేకుండా సర్ది మనిగేలా చేయాలని ఎమ్మెల్యే ఆదేశించి వెళ్ళిపోయారు. ఈ సంఘటనతో కూటమిలో విబేధాలు ఎంత స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతున్నాయని యలమంచిలి అసెంబ్లీ నియోజక వర్గంలో పెద్ద చర్చ నీయాంశంగా మారింది.

# గాలిలో దీపంలా ఆడపిల్లల ప్రాణాలు!

### రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా?

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్




**విశాఖపట్నం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో కూటమి ప్రభ త్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు, ప్రమా దకరస్థాయికి చేరాయని, ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మె ల్సీ వరుదు కళ్యాణి ఆక్షేపించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం, సీఎం ఉన్నారా? అని ఆమె మండిపడ్డారు. వరసగా అత్యాచార ఘటనలు, దారుణహత్యలు జరుగుతున్నా హెూం మంత్రి కానీ, ఆడపిల్లల రక్షణకు కంకణం కట్టుకున్నానని ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ స్పందించడం లేదని దుయ్యబట్టారు. నాలుగు నెలలకే మహిళల రక్షణను గాలికి వదిలేశారన్న ఎమ్మెల్సీ, దిశ యాప్ ఉండి ఉంటే బద్వేల్‌లో దారుణహత్యకు గురైన బాలిక బ్రతికి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి చేసి, దిశ చట్టాన్ని ఆమోదింపచేసి, అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోమన్న వరుదు కళ్యాణి.. ప్రజలు, మహిళలతో పోరాడతామని ప్రకటించారు.

రాష్ట్రంలో అసలు ఆడపిల్లలు బ్రతకాలా? వద్దా? అన్న సందేహం కలుగుతోందని, అందుకు టీడీపీ కూటమి నాలుగు నెలల దారుణ పాలనలో చోటు చేసుకున్న అనేక ఘటనలు కారణమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెప్పారు. హెూమ్ మంత్రి అనిత సొంత నియోజకవర్గంలో ఇద్దరు మహిళలకు బట్టలుడదీసి కొట్టినా స్పందించ లేదని, పక్క నియోజకవర్గంలో బాలిక అదృశ్యమైనా పట్టించుకోలేదని, కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని గుర్తు చేశారు. మాఫియాలా మారి ఎక్కడికక్కడ ఇసుక, మద్యం ద్వారా దోచుకోవడం తప్ప మహిళలు రక్షణ ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు. ఎంతసేపూ జగన్‌గారిని విమర్శించడం, వెకిలిగా మాట్లాడడం తప్ప, హెూం మంత్రి చేస్తోంది ఏమీ లేదని, విధి నిర్వహణలో ఆమె దారుణంగా విఫలమయ్యారని వరుదు కళ్యాణి తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ వాష్‌రూమ్‌ల్లో హిడెన్ కెమెరాలతో 300 మంది విద్యార్థినిలు ఆందోళన చేసినా పట్టించుకోలేదని, నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని, గుర్తు చేశారు. అసలు తాము మహిళలకు రక్షణ కల్పించగలమా? లేదా? అన్నది కూటమి ప్రభుత్వం తేల్చి చెప్పాలని వరుదు కళ్యాణి కోరారు. వీకెండ్ అయితే చాలు సీఎం, డిప్యూటీ సీఎం విశ్రాంతి కోసం పక్క రాష్ట్రానికి వెళ్లిపోతారని, ఇక్కడ ఏం జరిగినా పట్టించుకోరని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ రూపొందించడమే కాకుండా, ప్రత్యేకంగా 12 దిశ పోలీస్ స్టేషన్లు, 12 మహిళా కోర్టులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దిశ పోలీసులకు 900 బైక్‌లు, 168 బొలెరో వాహనాలతో ఒక వ్యవస్థ ఏర్పాటు చేశారని వరుదు కళ్యాణి గుర్తు చేశారు. 12 దిశ పోలీస్‌స్టేషన్లలో డీఎస్పీ స్థాయి అధికారులను నియమించారని తెలిపారు. దీంతో ఎంతో మంది ఆడపిల్లలను ఆపద నుంచి కాపాడడం జరిగిందన్న ఆమె, కూటమి ప్రభుత్వంలో చివరకు ఒక సీఐ తల్లికి కూడా రక్షణ లేదని గుర్తు చేశారు.


ఏడుకొండలు వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం - తంటికొండ గోకవరం మండలం

### బహిరంగ వేలం పాటల ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తులు సమర్పించు కొబ్బరి చెక్కలు పోగు చేసుకొను లైసెన్సు హక్కు గుర్చి 2 సంవత్సరాల కాల పరిమితికి ది.30.10.24 బుధవారం ఉదయం 11 గంటలకు దేవాధాయ-ధర్మధాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశములకు లోబడి శ్రీ తనిఖీదారు దేవాదాయ శాఖ రాజమహేంద్రవరం వారి సమక్షమున ఆలయ కార్యనిర్వహణాధికారి వారిచే కొండపై యున్న దేవస్థానం కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆశక్తి గలవారు పాల్గొనవలసిందిగా తెలియచేయడమైనది.

| వరుస సంఖ్య | హక్కు వివరములు సమయం | పాట ధరావత్తు | కాల పరిమితి | రిమార్కు |
|---|---|---|---|---|
| 1 | కొబ్బరి చెక్కలు పోగు చేసుకొను లైసెన్సు హక్కు గుర్చి ఉదయం 11 గంటలకు | 10,000 | ది.30.10.24 నుండి ది.31.09.26 వరుకు | 2 సంవత్సరాలకు (అనగా ది.30.10.24 నుండి ది.31.09.26 వరుకు) హెచ్చుపాట మొత్తముపై 10 శాతం అధనంగా చెల్లించు నిర్ణయం |

కార్యనిర్వహణ అధికారి
వి.సత్యనారాయణ

# దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న సమారాధన

## అన్న సమారాధనకు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు నాలుగు లక్షలు భారీ విరాళం



**గోకవరం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని గోకవరం దేవి చౌక్ శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నసమారాధన కార్యక్రమంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు, గోకవరం సీఐ సత్య కిషోర్, ఎస్ఐ పవన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి తొలిత అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు, ప్రజలు తరలివచ్చి అన్న సమారాధనలో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు నాలుగు లక్షలు రూపాయలు భారీ విరాళం ఇచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. సుమారు 7 వేల మంది వరకు భక్తులు అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్ద దాసరి తమన్నదొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్నదొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, దేవి చౌక్ సేవకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తోటి విద్యార్థులకు చేయూత



**అచ్యుతాపురం, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** అచ్యుతాపురం జడ్పీహెచ్ స్కూల్లో 2003-2004కు సంబంధించిన బ్యా చ్ విద్యార్థులు తమతో చదువు కున్న తోటి విద్యార్థులకు చేయూతను అందించారు. 20 03-2004 బ్యాచ్‌లో చొప్పా బాలకృష్ణ మరియు అల్లు సంధ్యారాణి అనే విద్యార్థులు వేరు వేరు కారణాలతో మరణించారు. అందుకు తోటి విద్యార్థులు అందరూ కలిసి తమకు తోచినంత సహాయం చేసి కొంత డబ్బును సమకూర్చారు. అందరూ కూర్చుని మాట్లాడుకుని చనిపోయిన విద్యార్థుల పిల్లలు పేరు మీద ఫిక్సిడ్ డిపాజిట్లు చేయాలనే ఆలోచన చేశారు. అందులో భాగంగానే విద్యార్థులు అంతా కలిసి మరణించిన విద్యార్థుల పిల్లలను ఆదివారం స్థానిక జడ్పీహెచ్ హైస్కూల్ కి రప్పించి వారి పేరు మీద వేసిన ఫిక్స్ డిపాజిట్ బాండ్లను వారికి అందించారు. చొప్ప బాలకృష్ణ పిల్లలకు 50వేల రూపాయలు, అల్లు సంధ్యారాణి పిల్లలకు 25 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయించారు. ఈ కార్యక్రమంలో 2003-2004 బ్యాచ్కు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

# గ్రీవెన్స్ కార్యక్రమం



**అమలాపురం, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ గ్రీవెన్స్ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా అమలాపురం కలెక్టరేట్ లోని గోదావరి భవన్లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. డివిజన్ ,మండల స్థాయిలో కూడా యధావిధిగా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బార్లను తలపిస్తున్న మద్యం షాపులు

### బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న సిండికేటుగాళ్లు



**కాట్రేనికోన అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మద్యం పాలసీ మద్యం దుకాణం దారులకు కాసులు కురిపిస్తోంది. మూడు రోజులకే మూడు క్వార్టర్లు, ఆరు ఫుల్ బాటిల్స్ లా వ్యాపారం కొనసాగుతోంది. ముఖ్యంగా షాపుల యజమానులు సిండికేట్ కాకుండానే పరిస్థితి ఇలా ఉంటే ఇక వారందరూ కుమ్మక్కైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించనలవి కాదు. మద్యం షాపుల వద్ద జన జాతర తలపిస్తోంది. దుకాణ యజమానులు కూడా షాపుకు వచ్చిన వారిని కొత్త అల్లుళ్లలా కూర్చోపెట్టి సకల మర్యాదలతో మద్యం తాగిపిస్తున్నారు. ప్రభుత్వం మద్యం షాపులను కేటాయించినా ఇంకా పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వలేదు. అయినా షాపు ప్రక్కనే మరొక షాపును ఏర్పాటు చేసుకుని, మద్యం వినియోగదారులకు లూజు మద్యాన్ని అందచేస్తూ గ్లాసులు, సోడాలు, తినేందుకు చిరు తిండిని ఏర్పాటు చేసి అదనంగా సంపాదిస్తున్నారు. ఇక పల్లెలలో గొలుసు దుకాణాల కొరకు వేలంపాటలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాలలో జనాభా ప్రాతిపదికన గ్రామంలో బెల్టు షాపు నిర్వహణకు నెలకు రెండు లక్షల రూపాయల నుండి, సంవత్సరానికి ముప్పై లక్షల రూపాయలు గ్రామానికి ఇచ్చేలా గ్రామ పెద్దలతో ఒప్పందాలు జరిగిపోతున్నాయి. పట్టించుకోవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ తెలియదు, మాకేమీ సంభందం లేదన్నట్లు మన్నుతిన్న పాములా మిన్నకుండిపోవడం వెనుక ఆంతర్యం ఎమిటో అనేది ఇట్టే అర్థమౌతుంది .ఒకొక్క మద్యం బాటిల్ పై 10 రూపాయలను పెంచి అమ్మేందుకు సిండికేటుగాళ్లు శ్రీకారం చుట్టారు. ముందుగా బెల్ట్ షాపులను ప్రోత్సహించేందుకు సిండికేటుగాళ్లు వారికి కావలసినంత సరుకును విచ్చల విడిగా సరఫరా చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. మండలంలో పలు గ్రామాలలో బహిరంగంగా వేలం పాటలు జరిపి క్వాటర్ ఎమార్పీ ధరపై 20 రూపాయల నుండి 70 రూపాయలు పెంచి అమ్ముతున్న ఈ అదికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. సందట్లో సడేమియా లాగ ఈ సిండికేటుగాళ్లు బెల్ట్ షాప్ యజమానులకు ఎమ్మార్పీ ధరపై మరొక 10 రూపాయలు పెంచి అందినకాడికి దోసుకొని అమ్మకాలు సాగిస్తున్నారు .ఈ సిండికేట్ గాళ్ళ ధన దాహానికి ప్రస్తుత ముమ్మిడివరం శాసనభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)కి చెడ్డ పేరు వచ్చేలా ఉందని పలువురు తెలుగు తమ్ముళ్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూళ్ల మత్తులో జోగుతున్న పోలీస్ ,ప్రొహిబిషన్ అధికారులు ఇప్పటికయినా మామూళ్ల మత్తు వదిలి అనుమతులు లేని పర్మిట్ రూములను నిలిపి, బెల్ట్ షాపులను నిర్మూలించి ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయించేలా చర్యలు తీసుకోవాలని పలువురు మద్యం ప్రియులు కోరుతున్నారు.

### అక్టోబర్ 21 సోమవారం "పీజీఆర్ఎస్

# ప్రజల అర్జీల పరిష్కార వేదిక 'మీ కోసం"

### – జిల్లా కలెక్టర్ ప్రశాంతి

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ అక్టోబర్ 21 న యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. అక్టోబర్ 21 సోమవారం "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయిలో అర్జీలను స్వీకరించడం కోసం అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున జిల్లా ప్రజలు, అర్జు దారులు ఈ విషయాన్ని గమనించాలని, మీ మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో స్థానికంగా అందుబాటులొ ఉండే డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. ఆర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు.

# సమాజ ప్రగతికి యువత సైన్స్ ఫలాలను అందుకోవాలి



**కాకినాడ, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** జనవిజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐడియల్ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో ఆదివారం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల కార్యకర్తలకు ప్రజాసైన్స్ ఉద్యమ తాత్వికతపై రిసోర్స్ పర్సన్ మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక నాయకులు వితపు బాలసుబ్రమణ్యం విజ్ఞాన శిక్షణా తరగతులను బోధించారు. జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూయువత శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన పెంపొందించుకుని ప్రజల కోసం సైన్స్,ప్రగతి కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్ అనే నినాదాలతో యువత ముందుకు కదిలేలా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ముందుగా జీఎన్ సాయిబాబా చిత్రపటానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి స్టాలిన్, రాష్ట్ర ప్యాట్రన్ డాక్టర్ చల్లా రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు రెడ్డి, మురళీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ యువత ఈ సమాజాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముందుకు రావాలని, తాత్వికత, తార్కిక, భౌతికవాద, ఆలోచనలు పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత కన్వీనర్ ఉమా మంగతాయారు, రాష్ట్ర నాయకులు కెవివి సత్యనారాయణ, కె శ్రీకృష్ణ సాయి, కాకినాడ నగర శాఖ అధ్యక్షులు డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్, కార్యదర్శి బివివి సత్యనారాయణ, యుటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ప్రభాకర్ వర్మ, సీనియర్ నేత కె సత్తిరాజు, మృత్యుంజయరావు, డాక్టర్ సూర్యనారాయణ, జీఎస్వెచ్చి వర్మ, ఎన్ కన్నబాబు, నాని బాబు, పద్మావతి, యుఎస్ఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి శ్రీరామారావు, పావని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న కాపు కార్తీక వన సమారాధన



**కాకినాడ, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రా కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తేదీన కార్తీక మాస ఆఖరి ఆదివారం రోజున స్థానిక కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్డు భవాని నగర్లోని శుభం కాపు కళ్యా మండపంలో నిర్వహించే కార్తీక వన సమారాధనకు కాపు, తెలగా, బలిజ, ఒంటరి కులాల వారంతా సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి తరలిరావాలని అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపు ఇచ్చారు. లీలా ఎంటర్ ప్రైజెస్ కార్యాలయంలో సంఘ కార్యవర్గ, జీవిత కాలసభ్యులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులుగా నూకల బలరాం, తుమ్మల కామరాజు, దొడ్డిపట్ల అప్పారావు, మాధవరపు సత్యనారాయణ, లంక రామ్మోహన్‌రావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావులకు కండువా వేసి అధ్యక్షుడు వాసిరెడ్డి సద్భావన సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు వాసిరెడ్డి మాట్లాడుతూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా రాష్ట్రంలో ఇటీవల ఎన్నికైన కాపు ప్రజా ప్రతినిధులు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులను వనభోజనం మహోత్సవంలో ఘనంగా సత్కరించి సన్మాన పత్రాలు అందజేస్తామన్నారు. ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో డిసెంబర్ ఒకటో తేదీన ఆదివారం కాపు వనభోజనాలు జిల్లాలో ఎక్కడా ఏర్పాటు చేయవద్దని దాసు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు బసవా ప్రభాకర్ రావు, మాధవరపు పట్టాభి రామయ్య, రామదేవు సీతయ్య దొర, సిద్ధు నూకరాజు, కొప్పిసెట్టి శ్రీను, కోన సోమేష్, మీడియా ప్రతినిధి బిందాన సురేష్ బాబు, ముమ్మిడి సత్యనారాయణ, గొల్లపల్లి లక్షణ రావు, బాజిబోయిన వెంకటేష్ నాయుడు, రంగ నాయకులు, దామిసెట్టి శ్రీనివాస్, కర్ణాసుల సత్యనారాయణ, రెడ్నం రాజా, పాట్నీడి ప్రకాష్, నల్లా సత్యనారాయణ, కాపు సద్భావన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రజక సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి

### ఆర్వీఎస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కరయ్య




**కాకినాడ, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల హామీల్లో భా గంగా కూటమి ప్రభు త్వం రజకులకు ఇచ్చిన హామీలు తక్షణం అమ లు చేయాలని, రజ క యువతకు ఉపాధి క ల్పించాలని రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కాకినాడ యుటిఎఫ్ హోమ్లో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రజకుల సమస్యలు పరిష్కారం లేదని అయితే అధికారులకు వచ్చిన వెంటనే రజకుల సామర్థ్యం పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం పేర్కొందన్నారు. సీఎం చంద్రబాబు రజక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రజక యువత, ఉద్యోగ, ఉపాధి హామీ నెరవేర్చాలని రజక వృత్తిదారుల చెరువులు వృత్తిని నిర్వహణ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రజకుల సమస్యలు పట్టించుకోలేదని తగిన గుణపాఠం అనుభవించారని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రజకుల సమస్యలపై దృష్టి పెట్టి తక్షణం సమస్యలు పరిష్కరించాలని సమావేశం కోరింది. రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో రజక ఓటర్లు సుమారు 10వేల పైబడే ఉన్నారని వారు ఆయా పార్టీల నేతల గెలుపోటముల నిర్ణయాతన శక్తిగా ఉన్నారని భాస్కరయ్య ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సి గురుశేఖర్, రాష్ట్ర కో శాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, మడక రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేకులకుంట అంకయ్య కమిటీ కార్యదర్శి రాయల మాలకొండయ్య, ఆవులమంద రమణమ్మ, పాగోలు శ్రీనివాసులు, కొజ్జవరపు మాణిక్యం, పోలేపల్లి శ్రీనివాసులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ పేరును ఖరారు



**అమలాపురం అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పేరాబత్తుల రాజశేఖర్ పేరును ఖరారు చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటించారు. గతంలో రాజశేఖర్ ఐపోలవరం జడ్పిటిసి మెంబర్గా పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పేరు పొందారు.

# తిరుమల సమాచారం

## శ్రీ వారిని దర్శించుకున్న భక్తులు 81 వేలు

**తిరుమల, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** శనివారం 80,741మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 31,581 మంది భక్తులు తలనీలాలు స్వామివారికి సమర్పించారు. 3 కొట్ల 45 లక్షల రూపాయలు హుండీ ద్వారా శ్రీవారికి ఆదాయం వచ్చింది. శనివారం టోకెన్ లేని భక్తులకు స్వామివారి దర్శనం 8 గంటలకు పైగా పడుతుందని టీటీడీ ప్రకటన లో తెలిపింది.

# బ్లాక్‌లో శ్రీవారి దర్శనం టికెట్లు

### ఎమ్మెల్సీపై కేసు నమోదు

**తిరుమల, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బ్లాక్ లో వీఐపీ టికెట్లు అమ్మిన కారణంగా, వైసీపీ ఎమ్మెల్సీ జకియా కాన్ పై తిరుమల విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. బెంగుళూరుకు చెందిన సాయి కుమార్ అనే భక్తునికి ఆరు విఐపిదర్శనం టికెట్లను 65. రూపాయలకు విక్రయించినట్లు భక్తుడు తిరుమల విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై అధికారులు విచారణ జరిపి,విచారణలో నిర్ధారణ కావడంతో పోలీసులకు టీటీడీ విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు చేసింది. ఇందులో 1. గా చంద్రశేఖర్, 2. గా ఎమ్మెల్సీ జకియా ఖాన్, 3. గా ఎమ్మెల్సీ పిఏ కృష్ణ తేజ పేర్లను చేర్చారు. కాగా ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్సీ జకియా ఖాన్ తాను వైసీపీని వీడి టిడిపిలో చేరుతుండడున వైసీపీ నాయకులు తమపై కుట్ర పన్నారని, ఆమె ఆరోపించారు. తన లెటర్కు డబ్బులు ఇచ్చారన్న విషయం తనకు తెలియదని, పోలీసులు సమాచార ఇవ్వటం వల్ల తెలిసిందని, తన పి ఆర్ ఓ సెలవుల్లో ఉన్న కారణంగా ఆ లెటర్స్ ఎవరు ఎవరికి ఇచ్చారో తెలియదని చెప్పారు.

# మా ఊళ్ళో గ్రంధాలయం ఆధ్వర్యంలో పిల్లలకు సహ పాఠ్య ప్రణాళిక అంశాలు అభివృద్ధి



**మునగపాక, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** మండలంలో పాటిపల్లి గ్రామంలో ఆదివారం మా ఊళ్ళో గ్రంధాలయం ఆధ్వర్యంలో పిల్లలకు సహ పాఠ్య ప్రణాళిక అంశాలు అభివృద్ధి సాధించటకు వాళ్లకి చేతి నైపుణ్యం వృద్ధి చెందు నిమిత్తం డ్రాయింగ్ క్లాస్ మరియు చేతివ్రాత అభివృద్ధి కి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము అని గ్రంధాలయం ముఖ్య ప్రోత్సాహకులు భీశెట్టి రామ లక్ష్మి తెలియ చేసిరి. ప్రముఖ భగవత్ గీత భోధకులు రామ లక్ష్మి మాట్లాడుతూ పిల్లలలో క్రమశిక్షణ, ఓర్పు, నైతిక విలువలు, భాషభివృద్ధి చెందు నిమ్మిత్తం భగవత్ గీత బోదిస్తున్నట్లు తెలిపిరి. ఈ కార్యక్రమం లో గ్రంధాలయం డైరెక్టర్ భీశెట్టి తులసి, డ్రాయింగ్ ఉపాధ్యాయులు చదరం రామ చంద్రరావు పాల్గొన్నారు.

### ప్రజా ఉద్యమ నేత పీ.వీ.రమణ

# 105వ జయంతి కార్యక్రమం



**మునగపాక, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** మునగపాక మండల కేంద్రమైన మునగపాక లో మాజీ శాసనసభ్యులు, నిస్వార్ధ ప్రజా ఉద్యమ నేత పీ.వి.రమణ 105వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రీ అప్పారావు, కౌలు రైతు సంఘం ఆళ్ల మహేశ్వ రరావు, కాండ్రేగుల రాము, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నల్ల బెల్లం పై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షల వ్యతిరేకంగా ఉద్యమం చేయడంలో కీలక పాత్ర పోషించారని, చెరుకు కేసర్లకి ఉచిత విద్యుత్తు అందించాలని పోరాటం నడిపారని గుర్తు చేశారు. అనకాపల్లి విద్యుత్ కో–ఆపరేటివ్ సొసైటీని ఆర్.ఇ.సి.ఎస్ సాకారంలో కొనసాగాలని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన పి.వి.రమణ ఆశయాల సాధించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ఆయన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ బ్రహ్మాజీ, పి.వి.రమణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కోరుకొండలో

# హాస్య నటుడు రాజబాబు జయంతి

### రాజబాబు విగ్రహం వద్ద పేరెంట్స్ కమిటీ నివాళులు





**కోరుకొండ, అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద సినీ హాస్యనటుడు స్వర్గీయ రాజబాబు జయంతి వేడుకలు ఆదివారం హైస్కూల్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజబాబు జయంతి పురస్కరించుకుని హైస్కూల్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ టి శివరామకృష్ణ, మాత రాజేశ్వరి ప్రభు, రాజబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజబాబు జయంతిని పురస్కరించుకుని స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ మాత రాజేశ్వరి ప్రభు మాట్లాడుతూ, 1975లో హాస్యనటుడు స్వర్గీయ రాజబాబు కోరుకొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం అప్పట్లో భారీ విరాళం ఇచ్చి, కళాశాల ఏర్పాటుకు ఆయన సేవలు అందించారని ప్రశంసించారు. కోరుకొండలో ఇప్పుడున్న శ్రీరాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆయన చలువ వల్లే ఏర్పడిందన్నారు. అప్పటి నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఒకే ప్రాంగణంలో ఉండేవని, ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో ఉండటం వల్ల త్వరలో శ్రీరాజబాబు ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో కూడా రాజబాబు విగ్రహం ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు సహకారం తీసుకుని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసభలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వి భూపతిరావు మాట్లాడుతూ, 575 సినిమాల్లో నటించారని, రాజబాబు టీచరుగా పనిచేసి, సినీ రంగంపై మక్కువతో సినీ రంగంలో ప్రవేశించారని తెలియజేశారు. ఆయన కోరుకొండలో రాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడమే కాకుండా, రాజమండ్రిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఆయన దాతగా నిర్వహించిన పనులు ఎన్నో ఉన్నాయని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జల్దు సుబ్రహ్మణ్యం, టి రాంబాబు, జాజుల సుబ్రహ్మణ్యం, బొడ్డుపల్లి నాగేశ్వరావు, శీలం ఏడుకొండలు, ఇతరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం ఏది



**అమలాపురం అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** మహిళలకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ఉచిత బస్సు సౌకర్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆదివారం నగరం నుండి బోడసకుర్రు వరకు మహిళలతో బస్సులో ప్రయాణం చేసి నిరసన తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. మీరు ప్రకటించిన పథకాలు నమ్మి ప్రజలు ఓటు వేసి గెలిపించారని వెంటనే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, మహమ్మద్ ఆరీఫ్, మాచవరపుకకఖ శివన్నారాయణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చెత్త అక్కడే! ఎక్కడ మురుగు అక్కడే!

# నగర సుందరీకరణ ఇదేనా?

## విచ్చలవిడిగా పశుసంచారం-ఒకపక్క వర్షాలు, మరో పక్క బురద మయమైన వీధులు - దీనావస్థలో విలపిస్తున్న బందరు నగరం..!










**మచిలీపట్నం,అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** బందరు నగరాన్ని భవ్య నగరంగా, దివ్య నగరం గా తీర్చిదిద్దాలనేది మంత్రి కొల్లు రవీంద్ర సంకల్పం. అటు చూస్తే చెన్నపట్నం, ఇటు చూస్తే విశాఖపట్నం, మధ్యనున్న మినీ పట్నం మన మచిలీపట్నం. నేడు మచిలీపట్నం నగరం పెళ్లి కళ కోల్పోయి పాతకళతో గోచరిస్తోంది.నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, నిర్లిప్తత వల్ల ఎక్కడ చెత్త అక్కడే! దర్శనం ఇవ్వడం వల్ల మంత్రి రవీంద్ర సంకల్పానికి తూట్లు పొడిచినట్లుగా అవుతోంది.ఎక్కడ మురుగు అక్కడే అన్న చందంగా,నగర తీరు మారింది. ఒక్క డివిజన్ అని ఏమి? ఏ డివిజన్ చూసినా ఏమున్నది గర్వకారణం? ప్రతి డివిజన్లోనూ సమస్యల మయం. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా?నిజం మరిచి నిదుర పోకుమా! అన్నట్లుగా ఇది మా సామాజిక బాధ్యత, మా ఉద్యోగ నిర్వహణ ధర్మం అనే మాట విస్మరించి సిబ్బంది సకాలంలో స్పందించకపోవడం వల్ల నగం ˘వీధులు మురికి మయంగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ నిరాశ జనకంగా తయారయ్యాయి.దానికి తగ్గట్లుగా సిబ్బంది పనితీరుపై నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణ కూడా లోపించిందని చెప్పవచ్చు. నగర వీధుల తీరు ఈ విధంగా ఉందంటే నగరపాలక సంస్థ సిబ్బంది పూర్తి నిర్లక్ష్యమే అని నగర ప్రజల ఉవాచ.

### నగరంలో ఎక్కడ పశువులు అక్కడే!ఎక్కడ చెత్త అక్కడే!

నగరంలో పశు నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ని ఆదేశించడం జరిగింది. కానీ నగరపాలక సంస్థ కమిషనర్ చూసీ చూడనట్లుగా వ్యవహరించడం వల్ల వీధుల్లో ఎక్కడ పశువులు అక్కడే తిష్ట వేస్తున్నాయి.దానికి తోడు ఎక్కడ చెత్త అక్కడే దర్శనం ఇస్తోంది. ప్రధాన రహదారుల సైతం చెత్త, దుర్గంధం తో జుగుప్సాకారంగా మార దంవల్ల నగరం ఈగల, దోమల మయమైంది. శుభ్రత పరిశుభ్రత పూర్తిగా లోపించిందనే చెప్ప వచ్చు.ద్విచక్ర వాహనదారులు విచ్చలవిడి పశు సంచారం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. రైతు బజారు, లక్ష్మీ టాకీస్ సెంటర్, కోనేరు సెంటర్, పరాస్ పేట సెంటర్, రామానాయుడు పేట, ఇనుగుదురుపేట, జలాల్ పేట, ఇలా ఒక్క సెంటర్ అనేమీ ప్రధాన వీధులలో సైతం పశు సంచారం వల్ల ప్రజలు నానాయాతనలు పడుతున్నారు. వర్షం తగ్గి వారం రోజులైనా కోనేరు సెంటర్ చుట్టుపక్కల దుస్థితి చూస్తే నగర తీరు అర్థం అవుతుంది.పశువులు సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల తీవ్ర రోగాల బారిన పడుతున్నాయి. చీకట్లో ద్విచక్ర వాహనదారులకు గేదెలు కూడా కనపడక పోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాల భారిన పడుతున్నారు.

అయినా నగరపాలక సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం, నిర్లిప్తత, వల్ల ద్విచక్ర వాహనదారులకు శారీరక వైకల్యం కలిగే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగినా నగరపాలక సంస్థ అధికారులకు చీమైనా కుట్టడం లేదు.వర్షం వచ్చి తగ్గి వారం రోజులైనా నగరానికి గుండెకాయ లాంటి కలెక్టరేట్ చుట్టుపక్కల గాంధీనగర్ ప్రాంతంలో మురుగునీరు రహదారులపై ప్రవహించడం చూస్తుంటే అత్యంత జుగుప్సాకరంగా కనిపిస్తుంది. ఒక్క ఆరవ డివిజన్ అనే మాట ఏమిటి? 7 వ డివిజన్, 8వ డివిజన్, నారాయణపురం ఈడేపల్లి బైపాస్ రోడ్, దిమ్మల రోడ్డు సెంటర్, ఇలా చాలా డివిజన్ల న్లో వర్షం తగ్గినా సరే మురుగునీటిలోనే మగ్గుతున్నాయి.

దీనికి ప్రధాన కారణం డ్రైనేజీల్లో సిల్టు తీయకపోవడమే. అంతర్గత రహదారులలో సైతం లైటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చాలా ప్రాంతాల్లో అయితే డ్రైనేజీ వ్యవస్థ లేదు అని చెప్పవచ్చు. పరాసు పేట ఏరియాలో సాక్షాత్తు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమీపంలోనే డ్రైనేజీ వ్యవస్థ తీరు అస్తవ్యస్తంగా ఉంది. ఎక్కడ చెత్త అక్కడే దర్శనం ఇస్తోంది. సాక్షాత్తు కలెక్టరేట్ వెనకవైపు మురుగునీరు తటాకం లా ప్రవహి స్తోందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీని వల్ల దోమల బెడద ఎక్కువైంది. ఇప్పటికే నగరంలోని పలు ఆసుపత్రులు జ్వర పీడితులతో, కిటకిటలాడుతున్నాయి.నగరాన్ని సుందరీకరణ చేయాలి,

భవ్య బందరు నగరంగా మార్చాలి అన్న దృఢ సంకల్పంతో ఉన్న మంత్రి రవీంద్ర కు అధికారులు, కూటమి నాయకులు సహకరిసే ‿నే పనులన్నీ చక్కబడతాయి. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా? నిజం మరచి నిదుర పోకుమా? నగరపాలక సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి నైతిక బాధ్యతతో సంస్కరణలకు శ్రీకారం చుడితే బందరు భవ్య నగరంగా మారుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. మరి ఆ దిశగా అడుగులు వేస్తూ నగర దశ మారుస్తారని ఆశిద్దాం..!

## వైవిధ్య ఉత్పత్తులలో ప్రపంచ అగ్రగామి టాటా

**- ఆర్థిక నిపుణులు చెరుకూరి కుటుంబరావు**



**గుంటూరు ,అక్టోబర్ 20 (ఆంధ్రప్రత్రిక) :** ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలలో వైవిధ్యం గల వస్తు ఉత్పత్తి చేస్తూ 420 బిలియన్ డాలర్ల వార్షిక ఆదాయంతో ప్రపంచ గుర్తింపు పొందిన వ్యాపార దిగ్గజంగా టాటా గ్రూప్ రూపొందటం అభినందనీయమని ప్రముఖ ఆర్థిక నిపుణులు, ప్రణాళిక సంఘ పూర్వ ఉపాధ్యక్షులు చెరుకూరి కుటుంబరావు పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో భారత్ ప్రగతిలో టాటాల పాత్ర అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి ముఖ్యఅతిథిగా హాజరై చెరుకూరి కుటుంబరావు ప్రసంగించారు. భారతదేశంలో 1868లో ప్రారంభించిన టాటా గ్రూప్ దేశానికి ఆర్థిక పునాదులు వేశారని, సంక్షేమం, ధాతృత్వాన్ని చాటి చెప్పారన్నారు. సంపదను సృష్టిస్తూ వాటి ఫలితాలను సామాన్యులకు అందించే ధ్యేయంగా టాటా సంస్థలు పని చేస్తున్నాయన్నారు. 1912 లోనే 8 గంటల పని విధానాన్ని, 1915లో ఉచిత వైద్య సహాయాన్ని, 1917లో కార్మిక సంక్షేమ విభాగాన్ని, కార్మికుల పిల్లలకు విద్యను అందించడం, 1920లో జీతంతో కూడిన సెలవులు ఇవ్వడం, 1920 లోనే కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయడం, 1921లో నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఏర్పాటు, 1928లో ప్రసూతి సెలవులు ఇవ్వడం, 1934లో కార్మికులకు బోనస్, గ్రాట్యుటీ లాంటి సంక్షేమ కార్యక్రమాలను భారత దేశంలో మొదటిగా ప్రవేశపెట్టిన ఘనత టాటా గ్రూపులదే అన్నారు. రతన్ టాటా ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన టెట్లీ టీ కంపెనీ, కోరస్ కంపెనీ, జాగ్వర్, లాండ్ రోవర్ కార్లను టాటా గ్రూపుల్లో విలీనం చేసుకుని అభివృద్ధిలో పయనించడం భారత దేశానికి గర్వకారణమన్నారు. టాటా గ్రూప్ ల వార్షిక ఆదాయం ప్రపంచంలోని 90 దేశాల జాతీయ ఆదయాల కన్నా ఎక్కువగా ఉండటం టాటా ల ప్రగతిని తెలియజేస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ టాటా గ్రూపు ప్రారంభంనుండే స్వాతంత్ర్య ఉద్యమానికి విరాళాలు అందించిందని, మహాత్మా గాంధీజీకి 1909 లో 25 వేలు, 1910 లో మరో 25 వేలు, ఆ తర్వాత 1947 వరకు %శ్రీ% లక్షా 25 వేలు విరాళాలు అందించి స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. విశిష్ట సేవలందించిన రతన్ టాటా కు భారత ప్రభుత్వం భారతరత్న అందించి గౌరవించాలన్నారు. 1907 లో టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీని, 1910 లో టాటా హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ సప్లై కంపెనీని, 1912లో ఇండియన్ సిమెంట్ కంపెనీని, 1917లో టాటా ఆయిల్ మిల్స్ కంపెనీని, టాటా ఇండస్ట్రియల్ బ్యాంకుని, 1919లో న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీని, 1920లో టాటా కన్స్ట్రక్షన్ కంపెనీని, 1936 లో టాటా ఇనిస్టూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ను మరియు టాటా ఎయిర్ సర్వీసెస్ కు , 1939లో టాటా కెమికల్స్ లాంటి కంపెనీలను స్థాపించి భారత పారిశ్రామిక ప్రగతికి టాటా గ్రూప్ పునాదులు వేసిందని వివరించారు. మాజీ మంత్రి వర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ జె. ఆర్. డి టాటా మహాత్మా గాంధీకి మద్దతుగా నిలిచారని, సహాయ నిరాకరణ, స్వదేశీ ఉద్యమం, దండి సత్యాగ్రహం లాంటి ఉద్యమాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రతన్ టాటా తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఉన్న డి. సాంబశివరావు విజ్ఞప్తిని మన్నించి క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించారన్నారు. రతన్ టాటా సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ ను ప్రకటించడం హర్షణీయమన్నారు. శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ టాటా గ్రూప్ భారతదేశంలో పారిశ్రామిక విస్తరణకు, ఉపాధి కల్పనకు, ఉద్యోగుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. క్రోనీ కాపిటలిజం నేడు అమలవుతూ ప్రభుత్వ వనరులను, ప్రజల ధనాన్ని లూటీ చేస్తూ వేలాది కోట్లు సంపాదిస్తున్న పాలకులకు, పారిశ్రామిక వేత్తలకు భిన్నంగా టాటా గ్రూప్ దేశభక్తి యుతమైన పారిశ్రామిక వేత్తలుగా ఉండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.ఎ.డి.ఏ. ఆర్. సుబ్రహ్మణ్యం, మానవత చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు.

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) నిర్వహిస్తాం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, అక్టోబర్, 20 (ఆంధ్ర పత్రిక):** ఈ నెల 21 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మం డల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

## మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని వెంటనే అమలుచేయాలి



**పొన్నూరు, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఎన్డీయే కూటమిలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని వెంటనే అమలు చేయాలని గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ డిమాండ్ చేసారు. ఆదివారం పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ నేతృత్వంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ బస్సులో పొన్నూరు నుంచి కట్టెంపూడి అడ్డరోడ్డు వరకు ప్రయాణించి మహిళా ప్రయాణికులతో ఉచిత ప్రయాణ పథక హామీ గురించి వివరించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడిన నెలలోపే ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు పరుచగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలలు దాటినా అమలు చేయక పోవటంతో మహిళలకు ఆర్థిక భారమౌతుందని తెలిపారు.అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో చిలకా విజయ్ మాట్లాడుతూ - ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ఇచ్చిన సూపర్-6 హామీలలో మొదటి హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం కూటమి ప్రభుత్వపు తాత్సార ధోరణని తెలియజేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆర్టీసీ ల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చలికొండ రవిబాబు, చేబ్రోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండలనేని కోటయ్య, పెదకాకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంతేటి ఎలమంద, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే దిలీప్, జిల్లా సోషల్ మీడియా సెల్ సమన్వయకర్త బిళ్ళా సునీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోట్ల బ్రహ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రేవంత్, యె.న్ఎస్.యూ.ఐ నాయకులు గిరీష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి..

### రూ. 5 లక్షల విలువైన యూనిఫారం దుస్తులను పంపిణీ చేసిన మంత్రి.



**మచిలీపట్నం, అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక):** రోజువారి విధులు సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలు, సంభవించిన వరదల్లో మచిలీపట్నం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఇటీవల విజయవాడ వరదల్లో మచిలీపట్నం నుంచి వెళ్లి వరద బాధి తులకు విశేష సేవలు అందించిన 250 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం ఉదయం మచిలీపట్నం నగరంలోని పంపులు చెరువు ఆవరణలో రూ.5 లక్షల విలువైన యూని ఫారం దుస్తులను మంత్రి పంపిణీ చేశారు.మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలువ గట్టులను బలోపేతం చేయకపోవడంతో భారీ వర్షాలు, వరదలకు ఇబ్రహీంపట్నం వద్ద బుడమేరుకు భారీ గండ్లు పడి విజయవాడ నగరంలోని సింగ్ నగర్ వంటి ప్రాంతాలను వరదలు ముంచెత్తాయన్నారు.ఆ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 10 రోజులకు పైగా విజయవాడ కలెక్టర్ లోనే ఉండి అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులను అప్రమత్తం చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ క్రమంలో విజయవాడలోని వరద బాధితులకు సేవలను అందించేందుకు మచిలీపట్నం నగరం నుంచి 250 మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు తరలి వెళ్లి బాధితులకు విశేష సేవలందించారని మంత్రి అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఈ యూనిఫారంలే కాకుండా తన వంతుగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన పాదరక్షకులు త్వరలో అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం కోసం ఇప్పటికే వైద్య శిబిరాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని నిర్వహించి వారి ఆరోగ్యాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు.అదేవిధంగా మచిలీపట్నం నుంచి విజయవాడకు బోట్లు, పడవలు తరలించి వాటి ద్వారా వరద బాధితులకు ఆహారం, ఔషధాలు అందించి మచిలీపట్నం తరపున విశేష సేవలు అందించి బాధితులకు అండగా నిలిచిన సందర్భాన్ని మంత్రి గుర్తు చేశారు.

మచిలీపట్నం మున్సిపాలిటీ దేశంలోనే రెండవదని, అలాంటి పురాతనమైన, విశిష్టత కలిగిన నగరాన్ని' నా బంగారు బందరు కోసం శ్రమదానం' కార్యక్రమ ంతో స్వచ్ఛ బందరుగా, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. నగరంలో డంపింగ్ యార్డులో లక్ష టన్నులకు పైగా చెత్త పేరుకుపోయి ఒదని, రానున్న మూడు నుంచి 6 నెలల్లో ప్రత్యేకంగా కేటాయిం చిన నిధులతో తరలింపుకు చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న రోజుల్లో నగరానికి చెత్త సమస్య లేకుండా తడి పొడి చెత్తగా వేరుచేసి సేకరించే విధంగా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే స్థలంలో ఒక సుందరమైన పార్కును నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు మాదివాడ రాము, వెంకట్రావు, నాగబాబు, కార్పొరేటర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు ప్రాంతంలో మద్యం దుకాణం వద్దు



**చీరాల,అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** మసీదు ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని చీరాల మండలం ఈపురు పాలెం గ్రామం ముస్లిం సోదరులు ఆదివారం ఆందోళన చేశారు.గ్రామంలోని తోటవారి వెళ్లే రోడ్డులో మసీదు వద్ద మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.విషయం తెలుసుకున్న మసీదు పెద్దలు ముస్లిం లు షాపు ఏర్పాటు వద్దని శుక్రవారం షాపు యజమాని దృష్టికి తీసుకు వచ్చారు.షాపు మారుస్తాను అని చెప్పి మాట మార్చి మసీదు వద్దే పెడతారని తెలిసిన ఆ ప్రాంతం ప్రజలు, ముస్లిం లు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.మసీదు ఉన్న ప్రాంత ంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన తమకు ఇబ్బందులు వస్తాయని చెప్పారు. ఈ మార్గంలో నిత్యం, విద్యార్థులు,మహిళలు,వయో వృద్ధులు సంచరిస్తూ తిరుగు తారు.మద్యం దుకాణం ఇక్కడ పెట్టడం వలన విద్యార్థులకు ఎంతో ఇబ్బందికర పరిస్తితి.అలాగే ఇక్కడకు వచ్చే మందు బాబుల వలన మహిళలకు ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. ఈ విషయం పై అధికారులు,నాయకులు,స్పందించి మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సాహిత్యం సమాజ విలువలు పెంపొందించాలి



**బాపట్ల, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక) :** సాహిత్యం సమాజ విలువలు పెంపొందిస్తుంది, ప్రతి హృదయంలో సాహిత్యం వెల్లి విరియాలని ఆచార్య ఎన్ జి రంగ అగ్రికల్చరల్ యూనివర్సిటీ విశ్రాంత అసోసియేట్ డీన్ దర్శి విష్ణు శంకర్ రావు అన్నారు. ఆదివారం బావ పూరి సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సాహితీ భారతీ ఆధ్వర్యంలో మర్రి మాలాద్రి రావు రచించిన తొలి పంట కవిత సంపుటి ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. విష్ణు శంకర్రావు రచయిత మాలాద్రి రావు సాహిత్య సేవలు వివరించారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన విశ్రాంతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కట్ట. వినయ్ కుమార్ ఆధునిక సాహిత్యం విలువలకు భాష ఉండాల్సిన గౌరవాన్ని వివరించారు. వర్ధమాన రచయిత సాహితీ భారతి సభ్యులు వెంకు. సనాతన సభకు స్వాగతం పలికారు. సాహితీ భారతీ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ నివేదిక సమర్పించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. చరిత్ర పరిశోధ కులు, ఎన్టీఆర్ అవార్డు గ్రహీత , బాపట్ల, రేపల్లె రంగస్థల పుస్తక రచయిత మన్నే శ్రీనివాస రావు మాట్లాడుతూ కార్మిక. కర్షక కష్టజీవుల శ్రమను రచయిత మాలాద్రి రావు తన తొలి పంట కవితా సంపుటిలో వివరించారని పేర్కొన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు మాట్లాడుతూ రచయిత మాలాద్రి రావు తన కవిత సంపుటిలో ప్రస్తుత సమాజంలో జరిగే అంశాలను పొందు పరిచారని అన్నారు. తనను పెంచి పెద్ద చేసి చదివించిన చీరాలకు చెందిన తట్టవర్తి కుటుంబానికి చెందిన గొల్లపూడి సీతారాం తొలి పంట పుస్తకాన్ని ఆవిష్కరించటం చాలా సంతోషంగా ఉందని రచయిత మాలాద్రి రావు అన్నారు. సభలో గొల్లపూడి సీతారాం ను ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కె. శ్రీ హరి రావు. విశ్రాంత అధ్యాపకులు జీవి సుబ్రహ్మణ్యం. కామరాజు కాళిదాసు, రచయిత ఎం.ఎల్. వి. ప్రసాదు. సాహితీ భారతి సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, నరసరాజు, వై నాగేశ్వరరావు, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు పి. సుబ్బారావు, బందా బాబు, కె భద్రయ్య, పి. విజయ సారథి తదితరులు పాల్గొన్నారు. తొలి పంట కవిత సంపుటి ని గురించి మస్తాన్ వలి వినిపించిన కవిత సభికులను రంజింప చేసింది. మర్రి మాలాద్రి రావువందన సమర్పణ చేశారు.

## బల్లికురవ మండలంలో మోస్తారు వర్షం



**బల్లికురవ, అక్టోబర్ 20 (ఆంధ్ర పత్రిక):** బల్లికురవ మండలం వ్యాప్తం గా ఆదివారం భారీ వర్షం కురిసింది. అల్ప పీడనం కారణంగా గత వారం రోజుల నుంచి వర్షాలు కులుస్తూనే ఉన్నాయి. ఇదే ఆదివారం మధ్యాహ్నం వరకు ఎండ కాయగా.. అక్కడ నుంచి కారు మబ్బులు అలుముకొని భారీ వర్షం కురిసింది.

వరి ,మిరప, మొక్కజొన్న, పొగాకు పంటలు సాగు చేసిన రైతులు తమ పంట పొలాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. వర్షాలు పడుతున్నాయి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని, అధికారులందరూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా రైతులు పంటలకు సంబంధించిన తగు సూచనలు అందించాలని, అద్దంకి ఎమ్మెల్యే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి..

## రూ. 5 లక్షల విలువైన యూనిఫారం దుస్తులను పంపిణీ చేసిన మంత్రి.





**మచిలీపట్నం, అక్టోబరు 20 (ఆంధ్రప్రత్రిక):** రోజువారి విధులు సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలు, సంభవించిన వరదల్లో మచిలీపట్నం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఇటీవల విజయవాడ వరదల్లో మచిలీపట్నం నుంచి వెళ్లి వరద బాధితులకు విశేష సేవలు అందించిన 250 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం ఉదయం మచిలీపట్నం నగరంలోని పంపుల చెరువు ఆవరణలో రూ.5 లక్షల విలువైన యూనిఫారం దుస్తులను మంత్రి పంపిణీ చేశారు.మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలువ గట్టులను బలోపేతం చేయకపోవడంతో భారీ వర్షాలు, వరదలకు ఇబ్రహీం పట్నం వద్ద బుడమేరుకు భారీ గండ్లు పడి విజయవాడ నగరంలోని సింగ్ నగర్ వంటి ప్రాంతాలను వరదలు ముంచెత్తాయన్నారు.ఆ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 10 రోజులకు పైగా విజయవాడ కలెక్టర్ లోనే ఉండి అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులను అప్రమత్తం చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ క్రమంలో విజయవాడలోని వరద బాధితులకు సేవలను అందించేందుకు మచిలీపట్నం నగరం నుంచి 250 మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు తరలి వెళ్లి బాధితులకు విశేష సేవలందించారని మంత్రి అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఈ యూనిఫారంలే కాకుండా తన వంతుగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన పాదరక్షకులు త్వరలో అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం కోసం ఇప్పటికే వైద్య శిబిరాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని నిర్వహించి వారి ఆరోగ్యాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మచిలీపట్నం నుంచి విజయవాడకు బోట్లు, పడవలు తరలించి వాటి ద్వారా వరద బాధితులకు ఆహారం, ఔషధాలు అంది ంచి మచిలీపట్నం తరపున విశేష సేవలు అందించి బాధితులకు అండగా నిలిచిన సందర్భాన్ని మంత్రి గుర్తు చేశారు.మచిలీపట్నం మున్సిపాలిటీ దేశంలోనే రెండవదని, అలాంటి పురాత నమైన, విశిష్టత కలిగిన నగరాన్ని' నా బంగారు బందరు కోసం శ్రమదానం' కార్యక్రమంతో స్వచ్ఛ బందరుగా, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. నగరంలో డంపింగ్ యార్డులో లక్ష టన్నులకు పైగా చెత్త పేరుకుపోయిందని, రానున్న మూడు నుంచి 6 నెలల్లో ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో తరలింపుకు చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న రోజుల్లో నగరానికి చెత్త సమస్య లేకుండా తడి పొడి చెత్తగా వేరుచేసి సేకరించే విధంగా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే స్థలంలో ఒక సుందరమైన పార్కును నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు మాదివాడ రాము, వెంకట్రావు, నాగబాబు, కార్పొరేటర్లు, పారిశుద్ధ్య కార్మికులుపాల్గొన్నారు.

# ట్రాక్టర్ల ద్వారా కూడా ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చు

## ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షనీయం.... కొమ్మాలపాటి



**పెదకూరపాడు, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** ఎటువంటి ఆంక్షలు లేకుండా ట్రాక్టర్ ద్వారా కూడా ఉచిత ఇసుక తీసుకెళ్లడం పై పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగినటువంటి సమీక్ష సమావేశంలో చంద్రబాబు నాయుడు ఇసుకపై తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదన్నారు.ఇసుక కొరతను అధిగ మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఎడ్లబండ్ల వరకు ఉచితంగా తీసుకెళ్ల వచ్చనీ ప్రకటించిన విషయం తెలిసినది, అయితే నిన్న జరిగిన సమీక్ష సమావేశంలో కొందరు సీనియర్ నాయకులు క్షేత్రస్థాయిలో ఇసుక కొరతను ఎదుర్కొంటున్నామని దీనిని అధిగమించేందుకు ట్రాక్టర్లు కూడా ఉచితంగా తీసుకెల్లేలా అవకాశం కల్పించాలని కోరిన వెంటనే, చంద్రబాబు నాయుడు ట్రాక్టర్లులో కూడా ఉచితంగా ఎటువంటి రుసుము కూడా లేకుండా ఇసుకను తీసుకువెళ్లవచ్చని, వారిపై ఎటువంటి కేసులు కూడా నమోదు చేయవద్దని అధికారులు ఆదేశిస్తూ నిర్ణయం ప్రకటించడంతో రాష్ట్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రవ్యాప్తంగా ఇసుకను ఒకే గుత్తేదారికి అప్పజెప్పి వందల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని అన్నారు, చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో అధికారంలోకి వస్తే ఇసుకను ఉచితంగా ఇస్తానని చెప్పిన విధంగానే ఇప్పటికే ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికి, అధిక వర్షాల కారణంగా కావచ్చు, ఇతర కారణాలు ఉన్నప్పటికీ, ఇసుక కొరతను అధిగమించలేకపోవడంతో నిన్నటి రోజున తీసుకొన్న నిర్ణయం పై రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణదారులు గాని, భవన నిర్మాణ కార్మికులు గాని, గృహ అవసరాలకు ఉపయోగించుకునేవారు అందరూ హర్షణ వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆదాయం కంటే, ప్రజల అవసరం తీర్చడమే బాధ్యతగా భావించి ట్రాక్టర్లకు కూడా ఉచిత అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలియజేస్తున్నాను అన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో పూర్తయిన మేజర్ కాలువ



**సంతమాగులూరు, అక్టోబర్ 20(ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని కొప్పరం కొప్పరం మేజర్ కాలువ పనులు మంత్రి ఆదేశాల మేరకు పూర్తి చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని ఏ ఒక్క రైతు నీరు లేక పంటలు నష్టపోకూడదు, ప్రతి ఒక్క రైతుకు చివరి ఎకరా వరకు నీరు అందించాలి అనే ఉద్దేశంతో మన మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంట కాలువల పై ప్రత్యేక దృష్టితో బాగు చేయించే క్రమంలో అద్దంకి బ్రాంచ్ కెనాల్ నుండి కొప్పరం మేజర్ కాలువను సుమారు 6 కిలోమీ టర్లు బాగు చేయించడం జరిగింది. సదరు మేజర్ కాలువ పరిధిలోని అన్ని గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గొల్లపల్లిలో ఘనంగా అవ్వ తాతల వేడుక.



**నూజివీడు ,అక్టోబర్ 20(ఆంధ్రపత్రిక ):** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో అవ్వ,తాతల దినోత్సవము నిర్వహించడం జరిగినది. గొల్లపల్లి గ్రామస్థులు బావిశెట్టి సుబ్బారావు, గురువెందపల్లి జువదాస్ ను విద్యాకమిటీ ఛైర్మన్ బావిశెట్టి వీరయ్య ఘుణంగా సన్మానించారు. ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. అమ్మమ్మ ,తాతయ్య, నాయనమ్మలను గౌరవించాలని కోరారు. మన జీవితంలో ఎదుగుదలకు అవ్వ తాతయ్యల సహాయం మరువలేనిదని, మనందరము కూడా ఎక్కువ సమయం వాళ్ళతో గడపాలని, మనందరికీ ప్రేమ జ్ఞానం , అవ్వా తాతల వలెనే కలిగాయని తెలిపారు. వాళ్ళ అప్యాయత గౌరవాన్ని చూపించడానికి ఇది ఉత్తమమైన మార్గమని, మన ఆరాధ మైన అమ్మమ్మ తాతయ్యలను సంత్కరించడం గొప్ప అనుభూతి అని తెలిపారు. చిన్నప్పటి నుంచి కథలు చెప్పి మనలందరినీ మంచి మార్గములో నడిపించారని తెలిపారు. మనవరాలు దేవిశ్రీ 10 వ తరగతి, మనవుడు హర్ష 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు అవ్వ తాతయ్యలను నమస్కరించడం, అవ్వ తాతయ్యలు దీవించడం జరిగినది. పుష్పగుచ్ఛం, స్వీట్స్ ,మెమెంటో, శాలువతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరి, సౌజన్య, మనోహరం, మోహన్ రావు, విఠల్ బాబు ,నాన్ టీచింగ్ సిబ్బంది నారాయణ , వరలక్ష్మి పాల్గొన్నారు.

# పల్లె పండుగతో - గ్రామాలకు పూర్వం వైభవం

## మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని )



**కలిదిండి,అక్టోబర్ 20(ఆంధ్రపత్రిక ):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం స్థానిక కలిదిండి మండల పరిధిలోని, పోతుమర్రు, కొచ్చర్ల, ఆవ కూరు, గ్రామాలలో ఆదివారం పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిలుగా తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మరియు మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని) పాల్గొని ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్లు, నిర్మాణాన పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని ) మాట్లాడుతూ ఈనెల 14 తారీకు నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కలిదిండి మండలానికి 60 సిమెంట్ రోడ్లు పనులు గాను, 5 కోట్ల 81 లక్షలు నిధులు మంజూరయ్యారని తెలియజేశారు. రాష్ట్రంలోని 13 వేలకు పైగా గ్రామపంచాయతీలో 4500 కోట్లతో చేపట్టే,30వేల అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో ఈ వారం రోజులు పండుగ వాతావరణం లా జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నరేగానిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్లు వేసి అభివృద్ధి అంటే ఏమిటో ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీ నిధులను తప్పుదోవ పట్టించి దొరికినోడికి దొరికినంతగా దోచుకుతిన్నారని, అందుకే అభివృద్ధి లేక గ్రామపంచాయతీల్లో, గ్రామాలు విలవిలాడాయని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ వల్ల రానున్న కాలంలో గ్రామపంచాయతీలు, గ్రామంలో శోభాయానంగా మారతాయని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీటి కొళాయి, మరుగుదొడ్లు, వస్తాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులు కూడా వేసి మన ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు కష్టపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి ( నాని) నంబూరి భీమరాజు, నంబూరి హరికృష్ణ, పామర్తి సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు , ఆవకూరు కళాధరరావు, లక్ష్మీపార్వతి, వడ్డీ గంగరాజు, సర్పంచ్ నరసయ్య, కొచ్చర్ల పేర్రాజు, బోయిన శ్రీను, పైడియ, పంచాయతీ కార్యదర్శి గొర్తి శివ సాయి తేజ, పంచాయతీరాజ్ ఏఈ బి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అండ్ ఈ సి ఎంఆనంద్, టెక్నికల్ అసిస్టెంట్ వై రాజేష్, గ్రామ పెద్దలు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పందిళ్ళపల్లి జెడ్ పి విద్యార్థులు



**వేటపాలెం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** త్రోవగుంట జిల్లా పరిషత్ హైస్కూలులో గత శనివారం అండర్ - 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ పోటీలకు జిల్లాస్థాయి బాల, బాలికల ఎంపికలు జరిగాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజక వర్గాలనుంచి మొత్తం 200మంది క్రీడాకారులు హాజరుకాగా వారిలో 12 మంది బాలురను, 12 మంది బాలికలను జిల్లా జట్టుకి ఎంపిక చేశారు. వీరిలో పందిళ్ళపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి వాయిల వెంకయ్య, వాయిల నందూ రావు అను ఇద్దరు విద్యార్థులు జిల్లా జట్టు వాలీ బాల్ పోటీలకు ఎంపికయినట్లు ఫిజికల్ డైరెక్టర్లు కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు తెలియ చేశారు. జిల్లా జట్టుకి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 21 నుంచి 23వ తేది వరకు సత్యసాయి జిల్లా హిందూపూర్ లో జరిగే అంతర జిల్లా వాలీబాల్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పందిళ్ళపల్లి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ చెరుకూరి రాంబాబు ఇతర ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అంతర జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియచేశారు.

## చాట్రాయి పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్లకు

### కౌన్సిలింగ్ నిర్వహించిన చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ




**నూజివీడు, అక్టోబర్ 20(ఆంధ్రపత్రిక ):** చాట్రాయి పోలీస్ స్టేషన్ నందు ఆదివారం ఉదయం రౌడీ షీటర్లకు ఎస్సై వ్యక్తిగతంగా మరియు సామూహికంగా కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. కౌన్సిలింగ్ లో భాగంగా రౌడీ షీటర్ లందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని, సమా జంలో శాంతి సామరస్యాలకు విఘాతం కల్పించకూడదని, చట్ట వ్యతి రేక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని అందరూ మంచి నడవడికను కలిగి ఉండి సత్ప్రవర్తన కలిగి ఉన్న వారి రౌడీషీట్లను తొలగించడానికి పై అధికారులకు వారి పేర్లను పంపిస్తామని తెలియ చేసినారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కాగిత



**బంటుమిల్లి, అక్టోబర్20 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండలం కొర్లపాడు, అర్తమూరు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొని సిమెంట్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగానే ప్రభుత్వం పని చేస్తుందని, ఈ పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల సందర్భంగా గ్రామాలలోని మౌలిక వసతులను కల్పన కొరకు పనిచేస్తున్నామని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలో ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారాన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు. రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని, ముఖ్యంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం,రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడతానని పేర్కొన్నారు.రాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కళాశాలలో టైక్వాండో యూనివర్సిటీ టీం సెలక్షన్ పోటీలు



**వేటపాలెం, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో అక్టోబర్ 22న జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో టైక్వాండో యూనివర్సిటీ టీం సెలక్షన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ అక్టోబర్ 22న జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ పరిధిలోని అన్ని జిల్లాల కళాశాలల నుండి యూనివర్సిటీ టీం సెలక్షన్ కు టైక్వాండో పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినీ విద్యార్థులకు కళాశాలలో వసతి సౌకర్యం కల్పించనునట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు కచ్చితంగా యూనివర్సిటీ ఫార్మేట్ లో ఎలిజిబిలిటీ ఫామ్ తో పాటు కళాశాల ఐడి కార్డ్ కలిగి ఉండాలన్నారు.

## కొట్లాట కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు



**మంగళగిరి, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** ఎర్రబాలెం గ్రామానికి చెందిన బెల్లం సురేష్ అనే వ్యక్తిని రామచంద్రపురం కరకట్ట రోడ్డుపై తాడేపల్లి కి చెందిన హరికృష్ణ విజయవాడ కృష్ణలంకకు చెందిన ఎలిసెట్టి రామకృష్ణ అనే వ్యక్తులు అడ్డగించి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఈనెల 18వ తేదీన అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు బాధితులు బెల్లం సురేష్ మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై వెంకట్ ఆదివారం తెలిపారు. అమాయకులను బెదిరించి ఎవరైనా అల్లర్లకు పాల్పడినా, దాడులకు దిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# డా " ఎ.పి. జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డ్ అందుకున్న సాబుజాన్







**బంటుమిల్లి, అక్టోబర్20 (ఆంధ్రపత్రిక):** ఆదివారం నాడు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్, గుంటూరు నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం మోడల్ హై స్కూల్, స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ కు డాక్టర్ ఎ.పి. జె అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డును, ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావు చేతుల మీదుగా అందజేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు, ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేసినందుకు, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చినందుకుగాను ఈ అవార్డు సాబుజాన్ ను వరించింది.ఈ సందర్భంగా సెయింట్ జాన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ సాబుజాన్ ను పలువురు ప్రముఖులు అభినందించారు. వారిలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఝాన్సీ సాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## దావోజీపాలెంలో ఏడు వందల మందికి ఉచిత నేత్ర వైద్య సేవలు



**పెడన అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** పెడన మండలం దావోజిపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో . 700 మందికి వైద్యులు సేవలు అందించారు.శ్రీ విజయ అమలేశ్వరి దేవి దేవస్థానం ఆధ్వర్యంలో విజయవాడ పడమటకు చెందిన అశ్విని ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం తో పాటు అవసరమైన 100 మందికి ఆపరేషన్లు చేయనున్నారు. 350 మందికి కళ్ళజోళ్ళుకూడా అందించనున్నారు. విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు అంకెం శ్రీనివాస్ గీతా శ్రీనివాస్ చైతన్య అరవింద్ నిఖిల మీనాక్షి ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. అలాగే 650 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అశ్విని ఫౌండేషన్ సభ్యులు పి రాజశేఖర్ పడాల రమేష్ సలీం బాబు సహకారంతో ఈ సేవలను అందించారు. అలాగే నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు కూడా తమ వంతు సహకారం అందించారు. శ్రీ విజయ అమలేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు అంకెం శ్రీనివాసరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.

# ఎపి ప్రజలకు దీపావళి కానుక..!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలి పారు. రాష్ట్రంలో 1.40 కోట్ల రేషన్ కార్డుదారులు ఉన్నారని, ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ పథకానికి ఏడాదికి రూ.3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్టు నాదెండ్ల మనోహర్ తెలిపారు. తదుపరి మంత్రివర్గ భేటీలో పథకానికి అనుమతి తీసుకుంటామని వెల్లడించారు.

# జగన్ వ్యాఖ్యలు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) :** ప్రజారోగ్యంపై మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ కుప్ప కూలిందన్నారు.గత ప్రభుత్వ తప్పి దాలను కూటమి ప్రభుత్వం సరిచేస్తుందని తెలిపారు. వైకాపా ప్రభు త్వం పైపులైన్లు వేయకపోవటంతో లీకేజీల కారణంగా మంచినీరు కలుషితమవుతుందని, తద్వారా డయేరియా ప్రబలిందన్నారు. కమీషన్ల కోసం అరబిందోకు 104, 108 వాహ నాలను కట్టబెట్టి, వాటి సేవలను నిర్వీ ర్యం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలకు కేంద్రం ఇచ్చిన నాబార్డు నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్య విద్య చదవాలన్న పేద విద్యార్థుల కలను ఛిద్రం చేశారని మండి పడ్డారు. జగన్ సొంత నియోజకవర్గం పులి వెందులలోని వైద్య కళాశాలలోనే 48 శాతం ఫ్యాకల్టీ కొరత ఉన్న కారణంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ ఎంసీ) మొట్టి కాయలు వేసిందని గుర్తు చేశారు. కొన్ని బోధనాసుపత్రుల్లో సరైన సిబ్బంది లేకపో వటంతో గత ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ పెనాల్టీ వేసిందన్నారు. జగన్ పాలనా సమయంలో మద్యం తాగి మూత్రపిండాలు, కాలేయ వ్యాధి బారిన పడి చాలామంది అనారోగ్యం పాలయ్యారని ఆవే దన వ్యక్తం చేశారు.

# కృష్ణమ్మ పరవళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

మొత్తంలో నీటి ప్రవాహం ఉండటంతో నదీ పరివాహకప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**శ్రీశైలంలో 6 గేట్ల ద్వారా నీటి విడుదల**

శ్రీశైలం జలాశయానికి కూడా భారీ మొత్తంలో వరద వచ్చి చేరుతోంది. 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం స్పిల్‌వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎగువ నుంచి శ్రీశైలానికి 2.17 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. కుడి, ఎడమ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసి 60 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# మహిళలకు రక్షణ ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేమి రాజ్యం చంద్రబాబు అం టూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బద్వేల్ కాలేజీ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన రాష్ట్రంలో సంచలన రేకెత్తించింది. వరుసగా రాష్ట్రంలో అరాచక శక్తుల అగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోవడాన్ని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేసిన వైఎస్ జగన్.. కూటమి ప్రభుత్వాన్ని కడిగిపారేశారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడ లేకపో తున్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలలకు, బాలికలకు రక్షణ లేకుండా పోయింది. నిత్యం ప్రతి రోజు ఎక్కడో ఒక చోట హత్యలు,అత్యాచారాలు, వేధింపులు జరుతూనే ఉన్నాయి. బద్వేల్‌లో కాలేజీ వి ద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని, ఈ దారుణ ఘటన హేయం, అత్యంత దుర్మార్గమన్నారు. ఈ ఘటన వెనుక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం ఉందన్నారు. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సింది పోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# ఈ ప్రమాదం హృదయ విదారకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రగాఢ సానుభూతి. ఈ బాధను తట్టుకునే శక్తి బాధితుల కుటుంబాలకు భగవంతుడు ప్రసాదించాలి. గాయపడిన వారు త్వర గా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను ' అని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. రాజస్థాన్‌లోని గుమత్ మొహల్లాకు చెందిన బాధి తులు సర్మూతురా ప్రాంతంలోని బరౌలీలో ఓ వివాహ వేడుకలో పాల్గొని టెంపోలో వస్తున్నారు. ఈ క్రమంలో ఓ బస్సు వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. 10 మంది ఘటనా స్థలంలో మృతి చెందగా.. ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మరో ఇద్దరు మరణించారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు ఉన్నారు.

# ఆగని బాంబు బెదిరింపులు..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ఆదివారం ఒక్కరోజే ఏకంగా 24 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటిలో ఆరు విమానాలు ఇండిగో విమానయాన సంస్థకు చెందినవే ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు అత్యవసర తనిఖీలు మొదలుపెట్టారు. దిల్లీ నుంచి లండన్‌కు వెళ్లాల్సిన విస్తారా విమానాన్ని ఫ్రాంక్‌ఫర్ట్‌కు దారి మళ్లించారు. అక్కడే తనిఖీలు నిర్వహించి రెండు గంటల తర్వాత తిరిగి లండన్‌కు పంపినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది. గమ్యస్థానాలు చేరుకున్న తర్వాత కూడా చాలా విమానాలకు బాంబు బెదిరింపులు అందుకున్నట్లు వెల్లడించారు. ఎయిరిండియా, ఆకాశ ఎయిర్, విస్తారా, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్‌లకు చెందిన కొన్ని విమానాలకు ఇదే పరిస్థితి ఎదురైంది.ఈ వ్యవహారంపై 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ' ఇప్పటికే ఎయిర్‌లైన్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఇలాంటి పనులు చేసే ఆకతాయిల ఆటకట్టించేందుకు కఠిన చర్యలు తీసుకొనే దిశగా పౌర విమానయానశాఖ కూడా సన్నద్ధమవుతోంది. బాంబు బెదిరింపులకు పాల్పడే వారిని నో- ఫ్లై లిస్ట్‌లో చేర్చాలని చూస్తోంది. అంతే కాదు అలాంటి వారికి కఠిన శిక్షలు వేసేలా చర్యలు తీసుకోవాలని యోచిస్తోంది.

# ఎలన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. భారతదేశంలో కూడా ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) విషయంపై గతంలో మస్క్ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పెన్సిల్వేనియాలో జరిగిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ.. ఓటింగ్ యంత్రాలు ఎన్నికలను రిగ్ చేస్తున్నాయన్నారు.డొమినియన్ ఓటింగ్ యంత్రాలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ యంత్రాలను ఫిలడెల్ఫియా, మారికోపా కౌంటీలలో ఉపయోగిస్తున్నారని, అయితే చాలా ఇతర ప్రదేశాలలో ఉపయోగించలేదని ఆయన చెప్పారు. ఇది యాదృచ్ఛికంగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఉపయోగించాలని, వాటిని చేతితో లెక్కించాలని కోరారు. "నేను సాంకేతిక నిపుణుడిని. నాకు కంప్యూటర్ల గురించి బాగా తెలుసు. నేను కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను విశ్వసించనను. ఎందుకంటే దానిని హ్యాక్ చేయడం చాలా సులభం. పేపర్ బ్యాలెట్ విషయంలో ఆ అవకాశం లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలి" అని మస్క్ అభిప్రాయపడ్డారు. కాగా.. ఈ సారి ఎన్నికల్లో ఎలన్ మస్క్ రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా నిలిచారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ట్రంప్ రాజకీయ కార్యాచరణ కమిటీకి 75 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చారు.

# డయేరియా మరణాలపై విచారణ..

(మొదటి పేజీ తరువాయి)

వైద్య సాయంపై ఆరా తీశారు.'డయేరియా కారణంగానే మరణాలు' అనే అంశంపై వైద్యశాఖ అధికారులతో మాట్లాడారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, సురక్షిత తాగునీరు అందజేస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయానంద్‌తో ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరణాలకు గల కారణాలతోపాటు ఆయా ప్రభుత్వ శాఖల పరంగా ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు సమగ్ర దర్యాప్తు చేయాలని సూచించారు. ఆ ప్రాంతంలో నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలకు పంపాలని.. సమస్య పరిష్కారం అయ్యేవరకు సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని, వైద్య శిబిరాలు కొనసాగించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ డబ్ల్యూఎస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు.

## ముత్యాలమ్మ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు



**మొగల్తూరు,అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యా లమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి ఆలయం దూర ప్రాంత భక్తులతో కిటకిట లాడుతూ కనిపించింది. దేవాలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. ఆల యానికి వచ్చిన భక్తులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పులిహోర, అరటిపళ్ళు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# పర్యాటకులకు శుభవార్త

**అక్టోబర్ 26 నుండి అధ్యాత్మిక యాత్రకు శ్రీకారం**



మంత్రి కందుల దుర్గేష్, చైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు, బోర్డ్ డైరెక్టర్ల చేతుల మీదుగా బస్సులు ప్రారంభించనున్నారు.

**రాజమహేంద్రవరం అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వారాంతంలో ప్రముఖ అధ్యాత్మిక దేవాలయాలు, పంచారామ క్షేత్రాలు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీకి పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తుందనిరాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ మేరకు అసెంబ్లీలో శాసనసభ్యుల సూచనల మేరకు ప్రణాళిక సిద్ధం చేశామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

భక్తులకు అధ్యాత్మిక సాంత్వనను అందించేందుకు
6 పుణ్య క్షేత్రాలతో అధ్యాత్మిక యాత్ర

- కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను కలుపుతూ ప్రతి శనివారం అందుబాటులో బస్సులు.. పర్యాటకుల రద్దీ, డిమాండ్ దృష్ట్యా ఆదివారం కూడా బస్సులు ఏర్పాటు చేసే యోచన..
- రాజమహేంద్రవరం సరస్వతీ ఘాట్ వద్ద టూరిజం శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం (ఐఆర్‌ఓ) వద్ద ఉదయం 6 గం.లకు బస్సులు ప్రారంభం.. రాత్రి 7.30 కి ముగియనున్న ప్రయాణం..
- మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు, బోర్డ్ డైరెక్టర్ల చేతుల మీదుగా త్వరలోనే బస్సులు ప్రారంభం
- పెద్దలకు రూ.1,000, 3-10 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు రూ. 800 టికెట్.. ప్రకృతి రమణీయత, అధ్యాత్మిక కలయికగా ఉన్న టూర్ ప్యాకేజీని యాత్రికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన మంత్రి దుర్గేష్

యాత్రికుల హృదయాలకు, మనస్సులకు అధ్యాత్మిక సాంత్వనను అందించేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒక రోజు అధ్యాత్మిక ప్రయాణ పర్యాటక ప్యాకేజీని అక్టోబర్ 26న ప్రారంభించబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో పలువురు ఎమ్మెల్యేల సూచనల మేరకు వారాంతంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, పంచారామ క్షేత్రాలను కలిపేలా ఒక రోజు టూర్ ప్యాకేజీకి ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఈ మేరకు వివరాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకానికి ముఖద్వారమైన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తొలుత అత్యంత ప్రసిద్ధి చెందిన పురాతన క్షేత్రమైన కోరుకొండ స్వయం భూ శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి దేవ స్థానం దర్శించిన అనంతరం రత్నగిరి కొండపై వెలసి భక్తుల కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా నిలిచిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయ దర్శనం, ఆ తర్వాత పితృముక్తి క్షేత్రంగా, పాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వరస్వామి ఆలయం దర్శించిన పిమ్మట విశాలమైన ప్రాకారాలతో, చాళక్యుల శిల్పకళా నైపుణ్యంతో అలరారుతూ పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమారరామ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శించుకొంటారని తెలిపారు. సామర్లకోట దేవాలయంలో మధ్యాహ్నం అన్న ప్రసాదాలు స్వీకరించిన అనంతరం అత్యంత ప్రాచీన మహిమాన్విత శివ లింగ క్షేత్రం ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శిస్తారని తెలిపారు. ఆ తర్వాత కోనసీమ తిరుపతిగా, ఏడు శనివారాల వెంకన్న దేవుడిగా భక్తులచే కీర్తి పొంది విశేషంగా ఆకట్టుకుంటున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని యాత్రికులు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అక్టోబర్ 26 నుండి బస్సులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని సరస్వతీ ఘాట్ వద్ద పర్యాటక శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం (ఐఆర్‌ఓ) వద్ద ప్రతి శనివారం ఉదయం 6 గంటలకు బయలుదేరే పర్యాటకుల బస్సు కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాల మీదుగా రాత్రి 7.00 గంటలకు రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి దగ్గర పుష్కర్ ఘాట్ కు చేరుకుంటుందన్నారు. అక్కడే పవిత్ర గోదావరి నదికి కన్నుల పండువగా హారతి ఇచ్చే ప్రాంతంలో మంత్ర ముగ్ధ దృశ్యాలను భక్తులు తిలకించేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. భక్తులు అధ్యాత్మిక ప్రపంచంలో మునిగి తేలేలా కార్యక్రమం పూర్తయిన అనంతరం 7.30 గంటలకు తిరిగి రాజమహేంద్రవరంలోని ఏపీటీడీసీకి చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్దకు భక్తులను చేరవేస్తామన్నారు. ఇంతటితో యాత్ర సమాప్తమవుతుందన్నారు. వివరాలకు యాత్రికులు ఐఆర్‌ఓను సంప్రదించాలని తెలిపారు.18 మంది సీటింగ్ సామర్థ్యంతో బయలుదేరే బస్సు ఆద్యంతం ప్రకృతి రమణీయత దృశ్యాల నడుమ ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న ఈ అధ్యాత్మిక యాత్ర భక్తులకు మానసికోల్లాసాన్ని కలిగించి అధ్యాత్మిక భావనను పెంచుతుందని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తుందని వెల్లడించారు. భక్తుల కోరిక మేరకు 18 మంది సమూహంతో పర్యాటక శాఖను సంప్రదిస్తే ప్రయాణం ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దలకు రూ.1000, 3-10 ఏళ్లలోపు చిన్నారులకు రూ.800 టూర్ ఛార్జీగా నిర్ణయించామన్నారు. ప్రకృతి రమణీయత, అధ్యాత్మిక కలయికతో కూడిన టూర్ ప్యాకేజీని యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ కోరారు. అధ్యాత్మిక భావంతో పాటు సాంస్కృతిక, చారిత్రాత్మిక ప్రదేశాలకు మరింత వెలుగులు అద్దడమే టూర్ ప్యాకేజీ ముఖ్యోద్దేశమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జానకిరామ్ పుట్టినరోజు వేడుకలు



**మొగల్తూరు, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామములో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం సాయంత్రం మొగల్తూర్ ఎస్బార్ బంకు వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జానకిరామ్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శెట్టి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గుబ్బల వీర వెంకట నాగరాజు, దొంగ స్వామి, మొగల్తూరు గ్రామం ఉప సర్పంచ్ బోనం నాగలక్ష్మి నరసింహారావు, మొగల్తూరు ఎంపీటీసీ దూసనపూడి మహేశ్వరి దొరబాబు, మాజీ సర్పంచ్ కర్రి వీరాస్వామి, లక్కు బాలాజీ, దేశంశెట్టి శ్రీనివాస్, బర్రె ఏడుకొండలు,గుడాల చింతన్న, పాలరాంబాబు, చిక్కాల శ్రీనివాస్, దూసూనపూడి సత్యనారాయణ, మైలబత్తుల రాంబాబు, వర్ధనపు సుధాకర్ బాబు, మేళం సోమ సత్య (రంగనాథన్)బన్ను, పులపర్తి నానాజీ, పెద్దపాటి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరులో ఘనంగా శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఊరేగింపు



**మొగల్తూరు,అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం ముక్కు వారి వీధి కర్ర కోత మిషన్ రోడ్డులో శ్రీ శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఆదివారం ఉదయం ఉత్సవ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి మొగల్తూరు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో శక్తి వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొగల్తూరు గ్రామానికి చెందిన భక్తులు ఉత్సవ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్: సిఐ దుర్గాప్రసాద్



**మొగల్తూరు అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో అంగనవాడి వర్కర్ కడలి వెంకటలక్ష్మి ఇంట్లో జరిగిన చోరీ కేసులో ఇద్దరు నిందితులను ఆదివారం అరెస్టు చేసినట్లు నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. దుర్గాప్రసాద్ తెలిపారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 14వ తేదీ రామన్నపాలెం గ్రామంలో అంగన్వాడి వర్కర్ కడలి వెంకటలక్ష్మి ఇంట్లో పట్ట పగలు జరిగిన చోరీ సంఘటనలో 1,50,000 విలువచేసే బంగారం వెండి ఆభరణాలు అపహరించుకుపోయారని అరెస్టు చేసిన నిందితులు మట్టపర్తి రాజకుమార్ , అల్లం రాములను విచారణ చేయగా తేలిందని తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు ఉన్నాడని అతడిని కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు. దొంగతనం కేసులో అరెస్టు చేసిన ఇరువురు నిందితులను రిమాండ్కు పంపుతున్నట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూర్ సబ్ ఇన్స్పెక్టర్ గోన బోయిన వాసు, ఏఎస్ఐ రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి పనులకు నిధులు..

(మొదటి పేజీ తరువాయి)

పంపారు.నాటి ప్రభుత్వం ఆ పనులను కనీసం పట్టించుకోకుండా పక్కన పెట్టేసింది. తాజాగా ఏలేరు రిజర్వాయర్‌కు వరద వచ్చినపుడు బాధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన జరిపినప్పుడు సాగు నీటి పనులకు సంబంధించిన గతంలో పంపిన ప్రతిపాదనలను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గుర్తు చేశారు. సత్వరమే చేయాల్సిన 39 పనులకు 8.97 కోట్ల నిధుల పరిపాలన అనుమతులు లభించాయి.జలవనరుల శాఖ ద్వారా టెండరు నోటీసు వెంటనే ఇచ్చేలా చూడాలని.. 2 నెలల్లోగా పనులు పూర్తయ్యేలా చూడాలని జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో.. కాకినాడ రూరల్, ముమ్మిడివరం, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, రామచంద్రపురం నియోజకవర్గాల్లో గుర్తించిన సాగు నీటి పనులు వెంటనే జరగనున్నాయి. ఏలేరు వరదల్లో నష్టం జరిగిన సాగునీటి పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని జిల్లా అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వచ్చిన ఏలేరు వరదలకు కొన్ని చోట్ల కాలువల గట్లు బలహీనం అయ్యాయి.. పూడికతీతలు చేయాల్సి ఉంది. మొత్తం 87 పనులను దీనిలో గుర్తించి, రూ. 5.97 కోట్ల మేర నిధులను కొన్ని జిల్లా కలెక్టర్ నిధుల నుంచి.. మరికొన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి సర్దుబాటు చేసి వెంటనే పనులకు టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## పేరుపాలెంలో నేడు దసరా ముగింపు అన్న సమారాధన



**మొగల్తూరు, అక్టోబర్ 20 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామం శివాలయం సెంటర్ కౌరువారిపాలెం రోడ్డులో శ్రీ శ్రీశ్రీ దేవి నవరాత్రి మహో త్సవములు(20 వ వార్షికోత్సవం) ఘనంగా ముగి సాయి. ముగింపు సందర్భంగా సోమవారం ఉదయం శ్రీ ముత్యాలమ్మ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ నందు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీదేవీ నవ రాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు కౌరు అమర్నాథ్ బాబ్జి, కౌరు సత్యసాయి బాబు, కడలి సత్య శేష్ కుమార్, కౌరు వెంకట్రామయ్య, కడలి శ్రీను, పాల సత్యనారాయణ, గుడాల బాలకృష్ణ, పస్తుల నాగ మురళీ కృష్ణ లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి భక్తులు ఈ కార్యక్రమము విజయవంతం చేయవలసినదిగా వాడు కోరారు.

# అభివృద్ధిలో దేశానికే ఆదర్శం కావాలి

**అమరావతి,అక్టోబరు 20 (ఆంధ్రపత్రిక) :** సీఆర్‌డీఏ కార్యాలయ భవన పనులతో ఏపీ రాజధాని నిర్మాణానికి మళ్లీ శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగిన అంశమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, మంత్రివర్గం, అధికారులు, ప్రజలకు ఆయన ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఇది అమ రావతి పునర్నిర్మాణం కంటే పునరుజ్జీవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజధాని రాష్ట్రానికి మధ్యలో ఉండాలని, అసెంబ్లీ, సీఎం, మంత్రులు, అధికారుల కార్యాలయాలు, కోర్టు భవనాలు.. ఇలా అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు.ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులతో కలిసి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భం మరువలేనిదన్నారు. తాను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమ యంలో ఏపీ రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించి అమరావతిలో సదుపాయాల కల్పనకు రూ.1000 కోట్లు కేటాయించానని గుర్తుచేసు కున్నారు. మళ్లీ రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించేందుకు ముందుకు రావటం హర్షించదగిన విషయమన్నారు. పట్టు వదలకుండా, బెదరకుండా, అణచివేతలను ఎదుర్కొంటూ అమరావతి రైతులు సాగించిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. అమరావతి కోసం సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఏపీ రాజధానిగా అమరావతి నిర్మాణం త్వరితగతిన పూర్తయి, ప్రజలకు అందుబాటులోకి రావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశానికి ఆదర్శంగా ముందుకు సాగాలని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఎపికి మరో తుఫాన్ గండం..!

(మొదటి పేజీ తరువాయి)

ఉంది మరియు ముందు మధ్యాహ్నం అదే ప్రాంతంలో కొనసాగింది. ఈరోజు, అక్టోబర్ 20, 2024. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో తూర్పు-మధ్య బంగాళాఖాతం మరియు ఉత్తర అండమాన్ సముద్రాన్ని ఆనుకుని అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది" అని ఐఎండి తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొంది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ, అక్టోబరు 22 ఉదయం నాటికి అల్పపీడనంగా మరియు తూర్పు మధ్య బంగాళాఖాతం మీదుగా 2024 అక్టోబర్ 23 నాటికి తుఫానుగా మారే అవకాశం ఉంది.ఆ తర్వాత, ఇది వాయువ్య దిశగా కదిలి అక్టోబర్ 24 ఉదయం ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల నుండి వాయువ్య బంగాళాఖాతంకి చేరుకునే అవకాశం ఉంది, 'అని ఐఎండి కూడా తెలిపింది. ఈ వ్యవస్థ ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని ఆదివారం తెలిపారు.అక్టోబర్ 21 ఉదయం నాటికి గాలుల వేగం గంటకు 45 కి.మీలకు చేరుకుంటుందని, గాలుల వేగం మరింతగా 40-50 కి.మీ వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. అక్టోబరు 21 సాయంత్రం నాటికి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని ఐఎండి పేర్కొన్నారు. అక్టోబర్ 23 ఉదయం మధ్య బంగాళాఖాతంలో గాలి వేగం గంటకు 65-75 కి.మీ వరకు చేరుకుంటుంది.తుఫాను వ్యవస్థ వాయువ్య దిశగా చేరుకుంటుంది. అక్టోబరు 24న ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరానికి ఆనుకుని బంగాళాఖాతంలో గాలి వేగం గంటకు 100 నుంచి 120 కి.మీ.లకు చేరే అవకాశం ఉందని మోహపాత్ర తెలిపారు.తుపాను కారణంగా తీవ్రమైన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్టోబర్ 25 వరకు ఒడిశా తీరం వెంబడి మరియు వెలుపల సముద్రంలోకి వెళ్లవద్దని ఆయన మత్స్యకారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి తీరప్రాంత రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను కారణంగా ఒడిశా తీర ప్రాంతాల్లో అక్టోబర్ 23 నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశాలో అక్టోబర్ 24 మరియు 25 తేదీల్లో గరిష్ట వర్షపాతం నమోదవుతుంది. ఒడిషాలోని కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి, అయితే రాష్ట్రంలోని కొన్ని చోట్ల పై కాలంలో అతి భారీ వర్షపాతం నమోదవుతుంది" అని మోహపాత్ర తెలిపారు.

### ఏపీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు

# టీడీపీ అభ్యర్థుల ఖరారు



**విజయవాడ, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు పట్టభద్రుల స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను అధికార టీడీపీ ప్రకటించింది. కృష్ణా – గుంటూరు, తూర్పు గోదావరి – పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవుల గడువు 2025 మార్చితో ముగియనున్నాయి. దీంతో ఈ రెండు స్థానాలకు తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. కృష్ణా – గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్, తూర్పుగోదావరి – పశ్చిమ గోదావరి జిల్లాల అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ పేరును ఖరారు చేశారు. ఈ మేరకు ఏపీ టీడీపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం అధికారికంగా వెల్లడిరచారు. కాగా, వైకాపా కూడా ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కృష్ణా – గుంటూరు జిల్లా అభ్యర్థిగా పొన్నూరు గౌతమ్ రెడ్డి పేరును ఖరారు చేసింది.

## అక్టోబరు 31న శ్రీవారి ఆలయంలో

# దీపావళి ఆస్థానం



**తిరుమల, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 31వ తేదీన 'దీపావళి ఆస్థానాన్ని' టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది.

ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు**

దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 31న తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

### నేరస్థుడికి మరణ శిక్ష పడేలా

# చూడాలి

## చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 20, (ఆంధ్రపత్రిక) :** వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌లో ప్రేమోన్మాది పెట్రోల్ దాడి ఘటనలో ఇంటర్ విద్యార్థిని మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కేసును ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరస్థుడికి మరణశిక్ష స్థాయిలో శిక్ష పడేలా చూడాలని ఆదేశించినట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. "బద్వేల్‌లో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరం. ఈ ఘటన నన్ను ఎంతగానో కలచివేసింది. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలి కావడం విచారకరం. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కేసులో వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించాను. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే... హంతకుడిని త్వరగా, చట్టబద్దంగా, కఠినంగా శిక్షించడమే. అందుకే ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నేరస్థుడికి మరణశిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ఆదేశించాను. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అధికారులకు సూచించాను" అని పేర్కొన్నారు.




BNKU 1వ అంతర్జాతీయ FIDE చెస్ ఫెస్టివల్–2024 నిర్వాహకులు ఆదివారం విజయవాడలో విలేకరుల సమావేశంలో ట్రోఫీలను ప్రదర్శిస్తున్నారు. ఈ మ్యాచ్‌లు అక్టోబర్ 22 నుండి 27 వరకు ICON పబ్లిక్ స్కూల్‌లో జరుగుతాయి.



విజయవాడలో 22 మరియు 23 తేదీల్లో ఆదివారం జరిగిన డ్రోన్ షో భాగంగా డ్రోన్‌లను సిద్ధం చేస్తున్న సాంకేతిక నిపుణులు







పోలీసు అమరవీరుల దినోత్సవానికి ఇందిరాగాంధీ స్టేడియంలో నేడు జరగబోయే కార్యక్రమానికి గ్రౌండును సిద్ధం చేస్తున్న దృశ్యం

ఆంధ్రపత్రిక ఫొటోలు : సి. హెచ్. విజయభాస్కర్














Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com